

## మూడు వేలు దాటిన కొత్త కేసులు..

14 మంది మృతి 2

/manamnews
www.manamnews.com


# మనం

జనం కోసం అక్షర యజ్ఞం..

తిరుపతి | శుక్రవారం • 31-3-2023 • సంపుటి:7 • సంచిక:85 • పేజీలు:8 • వెల:రూ.5

AMARAVATHI | ANANTHAPURAM | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | KADAPA | HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHBUBNAGAR | WARANGAL | KHAMMAM

2



## పండగ వేళ విషాదం

ఆలయంలో మెట్లబావిలో పడిన భక్తులు..

12 మంది మృతి

చైత్రమాసం, శుక్రవారం, తిథి: దశమి, పూర్తిగా, నక్షత్రం: పుష్యమి, పూర్తిగా, వర్జ్యం: సా.4.16-6.04 వరకు, దుర్ముహూర్తం: ఉ.11,56-మ.12.44, రాహుకాలం: ఉ.10.49-మ.12.20 వరకు

# అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణం

స్వామి వారికి పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించిన మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి

భారీగా తరలివచ్చిన భక్తులు

భక్తి శ్రద్ధలతో కళ్యాణాన్ని వీక్షించి పులకించిన భక్తకోటి





**భద్రాచలం, మార్చి 30 (మనం న్యూస్):** భద్రాద్రి పుణ్యక్షేత్రంలోని మిథిలా స్టేడియంలో శ్రీ సీతారాముల కళ్యాణం మహోత్సవాన్ని వేద మంత్రోత్సవాలు, మంగళవాయిద్యాల మధ్య కమనీయంగా నిర్వహించారు. భక్తుల భక్తిభావంతో, భక్తిశ్రద్ధలతో శ్రీ రామ జయ రామ జయ జయ రామ ధ్వనుల మధ్య అభి జిత్ ముహూర్తాన శ్రీ సీతారాముల కళ్యాణం కమనీయంగా కన్నుల పండువగా జరిగింది. శ్రీ రామ భక్తుడైన భక్త రామదాసు చేయించిన ఆభరణాలను అలంకరించుకుని రామయ్య పెండ్లి కొడుకుగా, సీతమ్మ పెండ్లి కుమార్తెగా దర్శనమిచ్చారు. సుముర్తాన జీలకర్ర, బెల్లం పెట్టారు. అనంతరం మాంగళ్యధారణ జరిగింది. ఆనవాయితీగా వస్తున్న రాములోరికి రాష్ట్ర ప్రభుత్వము తరపున రాష్ట్ర దేవాదాయ ఇంద్రకరణ్ రెడ్డి దంపతులు ముత్యాల తలంబ్రాలు, పట్టు వస్త్రాలు సమర్పించారు. టిటిడి తరపున స్వామివారికి పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించుకున్నారు. వేడుకలకు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. రాష్ట్ర నలుమూల నుండి అధిక సంఖ్యలో తరలివచ్చారు. భద్రాద్రి ఆసాంతం భక్తుల సందడితో నిండిపోయింది. శ్రీరామ నామస్మరణతో భద్రగిరి మారుమోగింది. శ్రీసీతారాముల కళ్యాణ ఉత్సవాలు నిర్వహించడంతో రాష్ట్ర నలుమూల నుండి భక్తకోటి జనం కుటుంబ సభ్యులతో తరలివచ్చి స్వామి వారి కళ్యాణాన్ని తిలకించి, స్వామి దర్శనభాగ్యం పొంది పునితులైనారు. పెద్దఎత్తున భక్తులు తరలి వచ్చే అవకాశం ఉన్నందున జిల్లా కలెక్టర్ నేతృత్వంలో భక్తులకు ..మిగతా 2లో





## అసెంబ్లీలో పోర్న్ వీడియోలు..

అడ్డంగా దొరికిన బీజేపీ ఎమ్మెల్యే

**ఇండోర్, మార్చి 30:** అసెంబ్లీ అంటే.. ప్రజల సమస్యలను పరిష్కరించడానికి ఏర్పాటు చేసిన వేదిక. ఎమ్మెల్యేలు, మంత్రులు.. దేశ అభివృద్ధి కోసం ఎలా పాటుపడాలో చర్చించుకొనే వేదిక. కానీ.. ఇప్పుడు ఉన్న రాజకీయ నాయకులు.. అసెంబ్లీ అర్థాన్నే మార్చేశారు. కొట్టుకోవడానికి, చైర్లు విసురుకోవడానికి, అసభ్యకరమైన పదజాలంతో తిట్టుకోవడం చేస్తూ ఉంటారు. ఇక తాజాగా ఒక ..మిగతా 2లో



## సమాఖ్య వ్యవస్థకు తూట్లు పొడుస్తున్న మోదీ సర్కార్

కేంద్రంపై మమతా బెనర్జీ ఆగ్రహం

**కోల్‌కతా, మార్చి 30:** మోదీ సర్కార్ లక్ష్యంగా పశ్చిమ బెంగాల్ సీఎం, టీఎంసీ అధినేత్రి మమతా బెనర్జీ విమర్శలతో విరుచుకుపడ్డారు. దేశంలో సమాఖ్య వ్యవస్థకు బీజేపీ తూట్లు పొడుస్తోందని ఆరోపించారు. టీఎంసీ ఆధ్వర్యంలో కోల్కతాలో చేపట్టిన నిరసన దీక్షలో ..మిగతా 2లో

## కొత్త పార్లమెంట్ అదిరింది..

ఆకస్మికంగా సందర్శించిన ప్రధాని మోదీ..



**న్యూఢిల్లీ, మార్చి 30:** ప్రధాని నరేంద్రమోదీ కొత్త పార్లమెంట్ భవనాన్ని ఆకస్మికంగా సందర్శించారు. నిర్మాణ పనులను అడిగి తెలుసుకున్నారు. అక్కడే ఉన్న కార్మికులతో ముచ్చటించారు ప్రధాని. దాదాపుగా గంట పాటు అక్కడే గడిపారు. పనులను క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రధాని వెంట లోక్ సభ స్పీకర్ ఓం బిర్లా కూడా ఉన్నారు. కొత్త పార్లమెంట్ ఆకస్మిక తనిఖీకి వెళ్లడం ఇదే కొత్త కాదు. గతంలో సెప్టెంబర్ 2021లో కూడా ఇలాగా పార్లమెంట్ కాంప్లెక్స్‌ను మోదీ ఆకస్మికంగా తనిఖీ చేశారు. 2020లో కొత్త పార్లమెంట్ భవనానికి శంకుస్థాపన చేశారు. ఆ సమయంలో మోదీ మాట్లాడుతూ.. 21 శతాబ్దపు భారతదేశానికి కొత్త పార్లమెంట్ కాంప్లెక్స అవసరం. పాత పార్లమెంట్ భవనం దేశ అవసరాలను తీరుస్తుంది, కొత్త పార్లమెంట్ భవనం దేశ ఆకాంక్షలను నెరవేస్తుందని ఆయన అన్నారు. కొత్త కాంప్లెక్స్ 64,500 చదరపు మీటర్ల నిర్మాణంతో రూ.20,000 కోట్ల సెంట్రల్ విస్టా ప్రాజెక్టో భాగం. పార్లమెంట్ భవన ప్రాజెక్ట్ వ్యయం రూ.971 కోట్లుగా అంచనా వేయబడింది. భూకంపాలు వచ్చినా కూడా తట్టుకునేలా, ప్రత్యక్షంగా ప్రత్యక్షంగా 2,000 మంది కార్మికులు మరియు పరోక్షంగా 9,000 మంది కార్మికులు భవన నిర్మాణంలో పాల్గొంటున్నారు. కొత్త భవనంలో 1,200 మంది ఎంపీలు ఉండేందుకు అనుగుణంగా రూపొందించబడింది. శ్రామ్ శక్తి భవన్ మరియు రవాణా భవన్ స్థానంలో కొత్త కార్యాలయ సముదాయం కూడా ఉంటుంది. ఇది భారతదేశ ప్రజాస్వామ్య వారసత్వాన్ని ప్రదర్శించడానికి ప్రత్యేకంగా రాజ్యాంగ హాల్, పార్లమెంటు సభ్యుల కోసం లాంజ్, లైబ్రరీ, వివిధ కమిటీ గదులు, భోజన ప్రాంతాలు, విస్తారమైన పార్కింగ్ స్థలాన్ని కూడా కలిగి ఉంటుంది.

## రాష్ట్రానికి నిధులివ్వండి

రుణ పరిమితిపై ఆంక్షలు సరికాదు

తెలంగాణ నుంచి ఏపీ జెన్‌కోకు రావాల్సిన బకాయిలు ఇప్పించండి

పోలవరానికి రూ.10 వేల కోట్లు మంజూరు చేయాలి

రాష్ట్రం ఖర్చు పెట్టిన నిధులను రీయింబర్స్ చేయండి

ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో సీఎం జగన్ కీలక చర్చలు

ముగిసిన ఢిల్లీ పర్యటన



**న్యూఢిల్లీ, మార్చి 30:** బుధవారం ఢిల్లీ వెళ్లిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్.. రాత్రి కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షాతో సమావేశం అయ్యారు.. ఇక, ఈ రోజు కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌తో భేటీ అయ్యారు. ఈ సమావేశంలో రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలపై చర్చించారు. ఈ సమావేశం ముగిసిన తర్వాత సీఎం తన ఢిల్లీ పర్యటనను ముగించుకుని విజయవాడ బయల్దేరి వెళ్లారు ఆంధ్రప్రదేశ్ సీఎం.. ఇక, కేంద్ర ఆర్థికశాఖ మంత్రితో ముఖ్యమంత్రి జగన్ చర్చించిన అంశాల విషయానికి వెళ్తే.. ఉపాధి హామీ పనులకు సంబంధించి రాష్ట్రానికి ఇవ్వాల్సిన బకాయిలు సుమారు రూ. 2,500 కోట్లు ఉన్నాయని, వెంటనే ఈ డబ్బు ..మిగతా 2లో



## తమిళనాట పెరుగుపై రగడ..

పెరుగు ప్యాకెట్ల పేరును 'దహీ'గా మార్చాలంటూ కేంద్రం ఆదేశం..

హిందీని రుద్దడంపై మండిపడిన సీఎం స్టాలిన్

**చెన్నై, మార్చి 30:** పెరుగు ప్యాకెట్ల పేరును 'దహీ'గా మార్చాలంటూ కేంద్ర ప్రభుత్వ సంస్థ ఆదేశించింది. అయితే హిందీయేతర రాష్ట్రాలపై హిందీని బలవంతంగా రుద్దడంపై తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్ మండిపడ్డారు. ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండరడ్స్ అథారిటీ ..మిగతా 2లో

## అప్పుడు చాలా బాధపడ్డా..

ఎన్నికలు ఎప్పుడొచ్చినా ఎదుర్కొనేందుకు సిద్ధం

స్వయం ఉపాధి ద్వారా యువతకు ఉద్యోగావకాశాలు కల్పిస్తాం

పాదయాత్రలో టీడీపీ నేత నారా లోకేశ్..

700 కిలోమీటర్లను పూర్తి చేసుకున్న యాత్ర

రాప్తాడు నియోజకవర్గంలోకి పరిటాల సునీత, శ్రీరామ్ ఘన స్వాగతం 2



## రైతులకు సాయంలోనూ కుల కోణం ఏమిటి?

కౌలు రైతుల కడగండ్లకు వైసీపీ ప్రభుత్వ విధానాలే కారణం

3 వేల మంది ఆత్మహత్యలకు పాల్పడ్డా స్పందన లేదు

బిడ్డ చనిపోతే అంబులెన్స్ ఇవ్వలేని పాషాణ ప్రభుత్వమిది

ఆస్పత్రుల నిర్వహణ, ప్రజారోగ్యంపై పాలకులకు శ్రద్ధ ఏదీ?

జనసేన అధినేత పవన్ కల్యాణ్



**హైదరాబాద్, మార్చి 30 (మనం న్యూస్):** ఆంధ్రప్రదేశ్‌లో కౌలు రైతుల కడగండ్లకు వైసీపీ విధానాలే కారణమని జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఆరోపించారు. రైతు స్వరాజ్య వేదిక రాష్ట్రకమిటీ సభ్యులతో గురువారం హైదరాబాద్‌లో పవన్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా కౌలు రైతుల స్థితిగతులపై రైతు స్వరాజ్య వేదిక ప్రతినిధులు పవన్‌కు నివేదిక అందజేశారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ.. ''అప్పులు తీర్చలేక రైతులు ప్రాణాలు తీసుకుంటున్నారు. వేల మంది ఆత్మహత్యలు చేసుకున్నా ప్రభుత్వంలో స్పందన లేదు. త్వరలో రైతుల కష్టాలపై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తాం'' అని తెలిపారు. రాష్ట్రంలో 3వేల మంది కౌలురైతులు ఆత్మహత్యకు పాల్పడ్డా.. జగన్ ప్రభుత్వంలో స్పందన లేదని పవన్ కల్యాణ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులకు సాయం చేయడంలోనూ కులకోణం ఏమిటి? అని పవన్ కల్యాణ్ ప్రశ్నించారు. ఏపీలో 80 శాతం వరి పంట కౌలు రైతుల సేద్యం నుంచి వస్తున్నదే అని పవన్ అన్నారు. ఇటీవల చనిపోయిన బిడ్డను తరలించేందుకు అంబులెన్స్ అడిగితే ఇవ్వని పాషాణ ప్రభుత్వమని పవన్ కల్యాణ్ మండిపడ్డారు. ఆస్పత్రులను మెరుగుపరచని వైసీపీ పెద్దలు, విశాఖను రాజధానిగా అభివృద్ధి చేసేస్తారట అని పవన్ విమర్శించారు. బిడ్డ మృతదేహంతో ..మిగతా 2లో

**మంచిమాట**

జీవితంలో ఎదుటివారిపై ప్రేమను చూపించడమే.. జీవితాంతం యవ్వనంగా ఉండేందుకు ఏకైక మార్గం.

**శుభోదయం**



## చంద్రబాబు అధికారంలోకి వస్తే రాష్ట్రం నాశనమే

వివరాలు 2

## అమరావతిపై జగన్ మంకుపట్టు వీడాలి

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ





## పండగ వేళ విషాదం

ఇండోర్, మార్చి 30: మధ్యప్రదేశ్‌లో శ్రీరామ నవమి వేడుకల్లో పెను విషాదం చోటుచేసుకుంది. ఓ ఆలయంలో మెట్లబావి పైకప్పుకూలి.. అందులో భక్తులు పడిపోయారు. ఇండౌర్లో జరిగిన ఈ దుర్ఘటనలో 12 మంది భక్తులు మృతిచెందగా.. పలువురికి గాయాలయ్యాయి. క్షతగాత్రుల ను ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. పటేల్‌నగర్ ప్రాంతంలోని మహదేవ్ జులేలాల్ ఆలయంలో రామనవమి ఉత్సవాలు జరుగుతున్నాయి. ఈ వేడుకలకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. స్థలాభావం కారణంగా కొందరు ఆలయ ప్రాంగణంలో ఉన్న మెట్లబావి పైనున్న ఫ్లోరింపై కూర్చున్నారు. అయితే, ఆ బరువును ఆపలేక ఫ్లోరింగ్ కుంగి ఒక్కసారిగా కూలిపోయింది. దీంతో దాదాపు 30 మంది భక్తులు బావిలో పడిపోయారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని సహాయకచర్యలు చేపట్టారు. నిచ్చెన సాయంతో కొందరు భక్తులను బయటకు తీసుకొచ్చారు. ఈ ఘటనలో మృతుల సంఖ్య 12కి పెరిగినట్టు ఇందౌర్ కలెక్టర్ వెల్లడించారు. ఘటనా స్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. ఈ ప్రమాదంలో 17మందిని కాపాడారు. వీరిలో అనేకమందికి గాయాలు కావడంతో వారిని ఆస్పత్రిలో చేర్పించారు. సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఈ బావి లోతు 50 అడుగుల పైనే ఉన్నట్లు తెలుస్తోంది.

**ప్రధాని దిగ్భ్రాంతి..**

ఈ ఘటనపై ప్రధానమంత్రి నరేంద్రమోదీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌కు ఫోన్ చేసిన అక్కడి పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. బాధిత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి ప్రకటిస్తున్నట్లు ట్వీట్ చేశారు. అటు సీఎం చౌహాన్ కూడా దీనిపై విచారం వ్యక్తం చేశారు. ఈ ఘటన చాలా దురదృష్టకరమని, సహాయకచర్యలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు.

## మూడు వేలు దాటిన కొత్త కేసులు..

న్యూఢిల్లీ, మార్చి 30: దేశంలో కరోనా వైరస్ మరోసారి విజృంభిస్తోంది. రోజురోజుకూ కొత్త కేసుల్లో భారీ పెరుగుదల కనిపిస్తోంది. తాజాగా కేంద్ర వైద్య ఆరోగ్య శాఖ అధికారులు వెల్లడించిన వివరాల ప్రకారం.. 24 గంటల వ్యవధిలో కొత్త కేసులు మూడు వేలకు పైనే నమోదయ్యాయి. బుధవారం ఉదయం నుంచి గురువారం ఉదయం వరకు 1,10,522 మందికి కరోనా నిర్ధారణ పరీక్షలు చేయగా.. 3,016 పాజిటివ్ కేసులు బయటపడ్డాయి. దాదాపు ఆరు నెలల తర్వాత ఈ స్థాయిలో కొత్త కేసులు నమోదు కావడం ఇదే మొదటి సారి. గతేడాది అక్టోబర్ 2వ తేదీన 3,375 కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్య శాఖ అధికారులు తెలిపారు. తాజా కేసులతో మొత్తం కరోనా బారిన పడిన వారి సంఖ్య 4,47,12,692కి చేరింది. కాగా నిన్నటితో పోలిస్తే (నిన్న 2151 కేసులు) కొత్త కేసుల్లో 40 శాతం పెరుగుదల కనిపిస్తోంది. ఇక దేశంలో రోజువారీ కొవిడ్ ఇన్ఫెక్షన్‌లో 50 శాతం పెరుగుదల కనిపిస్తోంది. ప్రస్తుతం దేశంలో 13,509 కేసులు యాక్టివ్‌గా ఉన్నాయి. మహమ్మారి కారణంగా ఇప్పటి వరకు 4,41,68,321 మంది కోలుకున్నారు. బుధవారం ఉదయం నుంచి గురువారం ఉదయం వరకు 24 గంటల వ్యవధిలో 14 మంది మృతి చెందారు. మహారాష్ట్రలో ముగ్గురు, ఢిల్లీలో ఇద్దరు, హిమాచల్ ప్రదేశ్లో ఒకరు, కేరళలో ఎనిమిది మంది చనిపోయారు. దీంతో దేశంలో మొత్తం మరణాల సంఖ్య 5,30,862గా నమోదైంది. ఇక ఇప్పటివరకు నమోదైన మొత్తం పాజిటివ్ కేసుల్లో 0.03 శాతం యాక్టివ్‌గా ఉన్నాయని కేంద్ర వైద్య ఆరోగ్య శాఖ అధికారులు తెలిపారు. రికవరీ రేటు 98.78 శాతంగా, మరణాలు 1.19 శాతంగా ఉన్నాయని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా ఇప్పటివరకు 220.65 (220,65,92,481) కోట్ల కరోనా వ్యాక్సిన్ డోసులను పంపిణీ చేశామని కేంద్ర వైద్య ఆరోగ్య శాఖ వెల్లడించింది.

## అసెంబ్లీలో పోర్న్ వీడియోలు..

(మొదటిపేజీ తరువాయి)

ఎమ్మెల్యే అయితే.. ఏకంగా అసెంబ్లీలోనే పోర్న్ వీడియోలు చూస్తూ అడ్డంగా దొరికిపోయాడు. ప్రజలకు ఆదర్శంగా నిలవాల్సిన రాజకీయ నేతలు.. ఇలా పనికిమాలిన పనులు చేస్తూ పదవికి ఉన్న పరువును తీస్తున్నారు. ఇక ఆ ఎమ్మెల్యే ఎవరో కాదు.. బీజేపీకి చెందిన నేత జదబ్ లాల్ నాథ్. త్రిపుర రాష్ట్రంలోని బగ్బాసా నియోజకవర్గానికి ఆయన ఎమ్మెల్యే. ప్రస్తుతం త్రిపుర అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న విషయం తెల్సిందే. ఆ సమావేశాల్లో పాల్గొన్న జదబ్ లాల్ నాథ్ ఇదుగో ఇలా పోర్న్ వీడియోలు చూస్తూ అడ్డంగా దొరికిపోయాడు. చుట్టుపక్కల వారు చూస్తారన్న భయం కానీ, వయస్సు, ప్లేస్ లాంటివి ఏమిచూసుకోకుండా అసెంబ్లీలో పోర్న్ వీడియోలు చూస్తూకనిపించాడు. ప్రస్తుతం ఈయన పోర్న్ వీడియోలు చూస్తూ దొరికిపోయిన వీడియో నెట్టింట వైరల్ గా మారింది. ఇక ఈ వీడియోపై నెటిజన్లు తమదైన రీతిలో స్పందిస్తున్నారు. ఇలాంటి నాయకులకా.. ఓటు వేసి గెలిపిస్తున్నామని కొందరు.. బీజేపీ ఎమ్మెల్యే చేసింది సిగ్గుచేటు పని ఇంకొందరు ఏకిపారేస్తున్నారు. అంత ఇంట్రెస్ట్ ఉంటే పదవికి రాజీనామా చేసి ఇంట్లో కూర్చొని అవే వీడియోలు చూసుకో అని ఇంకొందరు ఘాటుగా కామెంట్స్ పెడుతున్నారు. మరి ఈ ఘటనపై సదురు ఎమ్మెల్యే ఎలా స్పందిస్తాడు.. అతడిపై పార్టీ ఎలాంటి చర్యలు తీసుకుంటుంది అనేది తెలియాల్సి ఉంది.

## సమాఖ్య వ్యవస్థకు తూట్లు పొడుస్తున్న మోదీ సర్కార్

(మొదటిపేజీ తరువాయి)

దీదీ మోదీ సర్కార్పై విరుచుకుపడ్డారు. బీజేపీయేతర రాష్ట్రాలను కాషాయ పాలకులు ఎదగకుండా చేస్తున్నారని దుయ్యబట్టారు. మన జీఎస్టీ సొమ్మునూ కేంద్ర పాలకులు లూటీ చేస్తున్నారని మండిపడ్డారు. వందరోజుల పని డబ్బును కూడా వారు నిలుపుదల చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. మనం దేశ వ్యతిరేకులమని, వారే నిజమైన జాతీయ వాదులని ప్రచారం చేసుకుంటున్నారని వ్యాఖ్యానించారు. దేశం పట్ల మనకు ప్రేమ లేదనే ఆలోచనా ధోరణితో వ్యవహరిస్తున్న కేంద్ర పాలకుల కండ్లు తెరిపిస్తామని అన్నారు. బీజేపీ నేతలు ఫ్యూడల్ దొరల్లా వ్యవహరిస్తూ వారికి వ్యతిరేకంగా జరిగే నిరసనలను చూపరాదని న్యూస్ ఛానెళ్లపై ఒత్తిడి తెస్తున్నారని మండిపడ్డారు. తమ ధర్నాను ప్రసారం చేయవద్దని బీజేపీ అన్ని న్యూస్ ఛానెళ్లపై ఒత్తిడి తెచ్చిందని దీదీ అన్నారు. ప్రజాస్వామ్యానికి మీడియా నాలుగో స్తంభమని, మన ప్రజాస్వామ్యాన్ని బీజేపీ దెబ్బతీస్తోందని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. బీజేపీకి వ్యతిరేకంగా ఎవరైనా మాట్లాడితే వారిపైకి ఈడీ, సీబీఐలను ప్రయోగిస్తున్నారని ధ్వజమెత్తారు. తాను విదేశీ పర్యటనలకు వెళ్లినప్పుడు కిరాయి మూకలకు డాలర్లను ఎరగా వేసి తనకు నల్ల జెండాలు చూపేలా బీజేపీ వ్యవహరించిందని దీదీ దుయ్యబట్టారు.

# రాష్ట్రానికి నిధులివ్వండి..

(మొదటిపేజీ తరువాయి)

మంజూరుచేయాలని కోరారు. రాష్ట్రంలో ప్రస్తుత ప్రభుత్వం తప్పులేకున్నా.. రుణాలపై కేంద్రం ఆంక్షలు విధించడం సరికాదని వివరించారు సీఎం. నిబంధనలు ప్రకారం ఇచ్చిన రుణ పరిమితిని కూడా తగ్గించారని, 2021–22లో రూ.42,472 కోట్ల రుణపరిమితి కల్పించి, తదుపరి కాలంలో రూ.17,923 కోట్లుకు కుదించిన విషయాన్ని ఆర్థిక మంత్రి దృష్టికి తీసుకెళ్లిన సీఎం. ఈ విషయంలో సానుకూల నిర్ణయం తీసుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. తెలంగాణ డిస్కంల నుంచి ఏపీ జెన్‌కోకు, 2014 జూన్ నుంచి 2017 జూన్ వరకూ సరఫరాచేసిన విద్యుత్తుకు సంబంధించి రూ.7,058 కోట్లు రావాల్సి ఉందని, ఈ డబ్బును వెంటనే ఇప్పించాల్సిందిగా కోరారు సీఎం జగన్.

మరోవైపు, 2014–15 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రాష్ట్రానికి రీసోర్స్ గ్యాప్ ఫండింగ్ కింద రూ.36,625 కోట్ల రూపాయలు పెండింగులో ఉన్నాయని, వాటిని విడుదల చేసేలా చూడాలని కేంద్ర ఆర్థిక మంత్రిని కోరారు సీఎం.. పోలవరం ప్రాజెక్టును వేగవంతంగా ముందుకు తీసుకెళ్లడానికి అడహాక్ గా రూ.10 వేల కోట్లు మంజూరుచేయాలని కోరిన సీఎం. డయాఫ్రంవాల్ ప్రాంతంలో చేయాల్సిన మరమ్మతులకు దాదాపు రూ.2020 కోట్లు ఖర్చు చేయాల్సి ఉందని, వెంటనే ఈ నిధులు విడుదల చేయాలన్నారు. పోలవరం ప్రాజెక్టు కోసం రాష్ట్ర ప్రభుత్వం సొంతంగా ఖర్చుచేసిన రూ.2600.74 కోట్ల రూపాయలను సత్వరమే రీయింబర్స్ చేయాలని కోరారు. పోలవరం ప్రాజెక్టు అంచనాలను టెక్నికల్‌అడ్వయిజరీ కమిటీ రూ.55,548 కోట్లుగా నిర్ధారించింది. దీనికి వెంటనే ఆమోదం తెలపాలని కోరుతున్నాను. దీంతోపాటు ప్రాజెక్టుకు సంబంధించి ఇతరత్రా అంశాలను కూడా చర్చించారు. రాష్ట్ర విభజన సమయంలో ప్రత్యేక హోదా ఇస్తామంటూ పార్లమెంటు సాక్షిగా కేంద్రం హామీ ఇచ్చిందని, రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి.

అనంతరం సీఎం జగన్ ఢిల్లీ పర్యటన ముగిసింది. గురువారం మధ్యాహ్నం ప్రధాని మోదీతో ఆయన సమావేశమవుతారని తొలుత వార్తలు వచ్చినప్పటికీ... ఆయనను కలవలేదు. మరో రెండు రోజుల్లో ఆర్థిక సంవత్సరం ముగుస్తున్న నేపథ్యంలో... ఆర్థిక సంక్షోభం నుంచి బయటపడేందుకు కేంద్ర సహకారం అవసరమని, పెండింగ్ నిధులతోపాటు



గ్రాంట్లు విడుదల చేయాలని జగన్ కోరినట్లు తెలుస్తోంది. 15 రోజుల వ్యవధిలో జగన్ ఢిల్లీకి వెళ్లడం ఇది రెండోసారి. ఈ నెల 17వ తేదీన ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో ఆయన చర్చలు జరిపారు.

# అప్పుడు చాలా బాధపడ్డా..

అమరావతి, మార్చి 30 (మనం న్యూస్): టీడీపీ యువనేత నారా లోకేశ్ పాదయాత్ర 55వ రోజును పూర్తి చేసుకుంది. పెనుకొండ నియోజకవర్గంలో లోకేశ్ పాదయాత్రకు టీడీపీ శ్రేణులు, అభిమానులు పెద్ద ఎత్తున సంఘీభావం పలికారు. ఈ నాటి పాదయాత్రలో గుట్టూరు వద్ద పాదయాత్ర 700 కిలోమీటర్లను చేరుకుంది. ఈ సందర్భంగా గుట్టూరులో లోకేశ్ శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గోరంట్ల, మడకశిర ప్రాంతాలకు తాగు, సాగు నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించేలా హంద్రీనీవా కాలువ నుంచి ఎత్తిపోతల పథకాన్ని ఏర్పాటు చేస్తామని చెప్పారు. కియా ఫ్యాక్టరీ వద్ద ఉద్యోగులు, సిబ్బందితో కొద్దిసేపు ముచ్చటించి వారి యోగక్షేమాలు తెలుసుకున్నారు. గుట్టూరు హైవే సమీపంలో భోజన విరామ స్థలంలో కుంచిటిగ వక్కలిగ సామాజికవర్గీయులతో సమావేశమై వారి సమస్యలు తెలుసుకున్నారు. సాయంత్రం సీకే పల్లి పంచాయితీ కోన క్రాస్ వద్ద పాదయాత్ర రాప్తాడు నియోజకవర్గంలోకి ప్రవేశించింది. మాజీమంత్రి పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్ ఆధ్వర్యంలో రాప్తాడు నియోజకవర్గ కార్యకర్తలు, అభిమానులు యువనేతకు ఘన స్వాగతం పలికారు. యువనేతపై పూలవర్షం కురిపించి బాణసంచా మోతలు, డప్పు శబ్దాలతో హోరెత్తించారు. కార్యకర్తల ఆనందోత్సాహాల నడుమ పాదయాత్ర కోన క్రాస్ వద్ద విడిది కేంద్రానికి చేరుకుంది.

మరోవైపు పాదయాత్రలో లోకేశ్ మాట్లాడుతూ... కియా వంటి మరెన్నో కంపెనీలు తెచ్చి యువతకు ఉద్యోగాలను కల్పించాలనే బలమైన కోరిక ఏర్పడిందని చెప్పారు. కంపెనీలను తీసుకురావడంలో వైసీపీ ప్రభుత్వం పూర్తిగా విఫలమయిందని అన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలన్నింటినీ జాబ్ క్యాలెండర్ ద్వారా నిరుద్యోగులకు ఇస్తామని చెప్పారు. స్వయం ఉపాధి ద్వారా యువతకు జీవనోపాధిని, ఉద్యోగావకాశాలను కల్పిస్తామని హామీ ఇచ్చారు. యువతకు అండగా నిలబడి వారిని పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దుతామని చెప్పారు.

చంద్రబాబు విజనరీ అని, విజనరీకి మారుపేరు చంద్రబాబు అని గూగుల్‌లో వస్తుందని చెప్పారు. సమర్థులకే చంద్రబాబు మంత్రి



పదవులను కట్టబెడతారని అన్నారు. చంద్రబాబు మరోసారి సీఎం అయ్యుంటే 5 లక్షల మందికి ఉద్యోగాలు వచ్చుండేవని చెప్పారు.

'అనంతపురం జిల్లా ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేశాం. కియా పరిశ్రమను పెట్టాం. అయినా ప్రజలు మమ్మల్ని ఎందుకు తిరస్కరించారు? అని చాలా బాధపడ్డాను. అందుకే నేను సెల్ఫీ ఛాలెంజ్ కార్యక్రమాన్ని తీసుకున్నాను. దీని ద్వారా మేం ఏం చేశాం? వైసీపీ ఏం చేసింది? అనేది ప్రజలకు స్పష్టంగా అర్థమవుతుంది. పెనుకొండలో ఇన్ని కంపెనీలు వచ్చాయనే సంగతి నేను చూసేవరకు కూడా నాకూ పెద్దగా అవగాహన లేదు. కానీ వాటిని చూశాక ఇన్ని వందల కంపెనీలు ఇక్కడున్నాయా? అని నేను ఆశ్చర్యపోయాను' అని లోకేశ్ చెప్పారు.

ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ఎదుర్కొనేందుకు టీడీపీ సిద్ధంగా ఉందని లోకేశ్ అన్నారు. 2019 ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేర్చిన తర్వాతే జగన్ ప్రజల వద్దకు వెళ్లి ఓట్లు అడగాలని చెప్పారు. దోపిడీ సొమ్మంతా జగన్ వద్దే ఉందని ఆరోపించారు. వైఎస్ వివేకా హత్యకు సంబంధించిన అంశాలన్నీ జగన్ చుట్టూనే తిరుగుతున్నాయని... వివేకాను ఎవరు చంపారనే విషయంపై ఇప్పటికే ప్రజలకు అవగాహన వచ్చిందని అన్నారు. ఇప్పటి వరకు నారా లోకేశ్ 706.9 కిలోమీటర్లు నడిచారు. ఈరోజు 11.8 కిలోమీటర్ల మేర యాత్ర కొనసాగింది.



## రైతులకు సాయంలోనూ కుల కోణం ఏమిటి?

(మొదటిపేజీ తరువాయి)

120 కిలోమీటర్ల దూరం మోటార్ సైకిల్‌పై వెళ్లిన ఆ గిరిజన దంపతులకు సీఎం జగన్ క్షమాపణలు చెప్పాలని పవన్ కల్యాణ్ డిమాండ్ చేశారు. కేజీహెచ్ లో గిరిజనులకు సాయపడేందుకు ఎస్టీ సెల్ ఉన్నా, ఆసుపత్రిలో ఉన్నతాధికారులు ఉన్నా పట్టించుకోకపోవడం అమానవీయమని పవన్ అన్నారు. ఆస్పత్రుల నిర్వహణ, ప్రజారోగ్యంపై పాలకులు ఎంత శ్రద్ధ చూపుతున్నారో అర్థం చేసుకోవచ్చని ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ గుర్తు చేశారు. ఈ తరహా ఘటన మన రాష్ట్రంలో మొదటిది కాదని, కొద్ది నెలల కిందటే తిరుపతి రుయా ఆసుపత్రి నుంచి బిడ్డ మృతదేహాన్ని తరలించేందుకు ఓ తండ్రిపడ్డ ఆవేదనను రాష్ట్ర ప్రజలు మరచిపోలేదన్నారు. మచిలీపట్నం సముద్ర తీరంలో ఓ బాలుడు చనిపోతే ఆ బిడ్డ మృతదేహాన్ని బంధువులు బైక్ మీద తీసుకువెళ్లారని, ఆసుపత్రుల్లో ఉన్న మహాప్రస్థానం వాహనాల పథకం ఏమైంది? అని పవన్ కల్యాణ్ ప్రశ్నించారు.

## చంద్రబాబు అధికారంలోకి వస్తే రాష్ట్రం నాశనమే

**వ్యవస్థలను మేనేజ్ చేసి అధికారంలోకి రావాలనుకుంటున్నారు**

**పోలవరం ప్రాజెక్టును నాశనం చేశారు**

**జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు**

అమరావతి, మార్చి 30 (మనం న్యూస్): టీడీపీ అధినేత చంద్రబాబు అతి పెద్ద మ్యానిప్యులేటర్ అని ఏపీ మంత్రి అంబటి రాంబాబు విమర్శించారు. వ్యవస్థలను మేనేజ్ చేసి మళ్లీ అధికారంలోకి రావాలనుకుంటున్నారని అన్నారు. అధికారంలోకి వస్తే రాష్ట్రాన్ని పునర్నిర్మిస్తామని చంద్రబాబు చెపుతున్నారని... కానీ ఆయన అధికారంలోకి వస్తే ఆయన ఆస్తులను, కొడుకు లోకేశ్ ను పునర్నిర్మిస్తాడని, రాష్ట్రానికి మాత్రం ఏమీ ఒరగదని చెప్పారు. పోలవరం ప్రాజెక్టును నాశనం చేసినట్టే మొత్తం రాష్ట్రాన్ని నాశనం చేస్తారని అన్నారు. పోలవరం ప్రాజెక్టులో జరిగిన తప్పిదాలన్నింటికీ టీడీపీనే బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ప్రాజెక్ట్ నిర్మాణం ఆలస్యం కావడం వల్ల దాని అంచనా వ్యయం భారీగా పెరిగిందని అన్నారు. చంద్రబాబు కోసమే జనసేనాని పవన్ క్యలాణ్ పుట్టాడని, ఆయనను దేవుడే రక్షించాలని అన్నారు.

## అమరావతిపై జగన్ మంకుపట్టు వీడాలి

అమరావతి, మార్చి 30 (మనం న్యూస్): అమరావతి రాజధాని అంశంపై ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మంకుపట్టు వీడాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ అన్నారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. అమరావతి రాజధాని ఉద్యమం 1200 రోజులకు చేరుకుని, చరిత్రలో కనివినీ ఎరుగని ఉద్యమమైందని తెలిపారు. అమరావతినే రాజధానిగా అభివృద్ధి పరచాలని హైకోర్టు చెప్పినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం లెక్కచేయకుండా సుప్రీంకోర్టుకెక్కిందని మండిపడ్డారు. సుప్రీంకోర్టులో కూడా జగన్ సర్కారుకు అనుకూలంగా స్టే ఇవ్వలేదన్నారు. తాడేపల్లిలో ఇల్లు కట్టుకున్న ఏకైక నేతగా జగన్మోహన్ రెడ్డి గత ఎన్నికల్లో ప్రజల్ని మభ్యపెట్టారని విమర్శించారు. అధికారంలోకి రాగానే మాట మార్చి, మడం తిప్పి, మూడురాజధానుల పేరుతో ప్రాంతాల మధ్య చిచ్చు పెడుతున్నారన్నారు. ఉగాది తదుపరి విశాఖ నుంచి పాలన సాగిస్తామన్న జగన్కు ఇటీవల జరిగిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో విశాఖలో చుక్కెదురయిందని అన్నారు. సీఎం జగన్మోహన్ రెడ్డి ఇప్పటికైనా విజ్ఞత ప్రదర్శించి అమరావతినే రాజధానిగా కొనసాగిస్తున్నట్లు స్పష్టమైన ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు.

## చంద్రబాబు ఒక 420

**ఎన్టీఆర్ కుటుంబ సభ్యులు సిగ్గులేకుండా చంద్రబాబు వెనుక తిరుగుతున్నారు**

**చంద్రబాబు కనుసన్నల్లోనే అమరావతి రైతుల యాత్ర**

**మాజీ మంత్రి కొడాలి నాని**



అమరావతి, మార్చి 30 (మనం న్యూస్): టీడీపీ అధినేత చంద్రబాబుపై వైసీపీ ఎమ్మెల్యే కొడాలి నాని మరోసారి విమర్శలు ఎక్కుపెట్టారు. సిద్ధాంతాలు కలిగిన వ్యక్తి దివంగత ఎన్టీఆర్ అయితే... చంద్రబాబు ఒక 420 అని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఎన్టీఆర్ కాళ్లు పట్టుకుని టీడీపీలో చేరిన చంద్రబాబు... ఆయన బతికుండగానే సీఎం పదవి నుంచి తప్పించారని అన్నారు. తిన్నింటి వాసాలు లెక్కపెడతాడని చంద్రబాబును ఉద్దేశించి ఎన్టీఆర్ ఆనాడే చెప్పారని తెలిపారు. ఎన్టీఆర్ కు వెన్నుపోటు పొడిచి సీఎం సీటును లాక్కున్నారని దుయ్యబట్టారు. ఎన్టీఆర్ రక్తం పంచుకుని పుట్టామని చెప్పుకుంటున్నవాళ్లు సిగ్గులేకుండా చంద్రబాబు వెనుక తిరుగుతున్నారని కొడాలి నాని విమర్శించారు. ఎన్టీఆర్ లా చాలా పౌరుషం ఉన్న వ్యక్తి హరికృష్ణ మాత్రమేనని చెప్పారు. ఎన్టీఆర్ లా సొంతంగా పార్టీ పెట్టి సీఎం అయిన వ్యక్తి జగన్ మాత్రమేనని అన్నారు. చంద్రబాబుకు స్వార్థం ఎక్కువని... ఎన్టీఆర్ పేరు చెప్పుకుని ఇప్పుడు కూడా ఓట్లు దండుకోవాలని అనుకుంటున్నారని విమర్శించారు. చంద్రబాబు కనుసన్నల్లోనే అమరావతి రైతుల పాదయాత్ర కొనసాగిందని ఆరోపించారు.

## సినిమా చూసినా, మతాన్ని అనుసరించినా ఉరి శిక్షే గతి..

**కిమ్ నియంతృత్వంలో అరాచకం**



ప్యాంగ్యాంగ్: ఉత్తర కొరియా గురించి ప్రపంచానికి తెలిసింది తక్కువ. అ దేశంలో ఏం జరుగుతుందో ప్రపంచానికి తెలియదు. కేవలం ఆ దేశం అణు ప్రయోగాలను మాత్రమే అక్కడి జాతీయ మీడియా ఛానెల్ చెబుతుంది. అయితే తాజాగా దక్షిణ కొరియా నివేదిక ప్రకారం ఉత్తర కొరియా ప్రభుత్వం తీవ్రమైన మానవహక్కుల ఉల్లంఘనటకు పాల్పడుతున్నట్లు తేలింది. ప్రజలు 'జీవించే హక్కు' అక్కడి ప్రభుత్వం కాలరాస్తోంది. మాదకద్రవ్యాలు వాడినా, దక్షిణ కొరియా ఇతర పాశ్చాత్య దేశాల సినిమాలు, డ్రామాలు చూసినా, మతపరమైన కార్యక్రమాల్లో పాలుపంచుకున్నా.. ప్రజలను నిర్దాక్షిణ్యంగా ఉరి తీస్తోంది. ఇటీవల పాశ్చాత దేశాలకు సంబంధించిన సినిమా చూసినందుకు ఇద్దరు టీనేజీ విద్యార్థులను ఉరి తీసి చంపేసింది కిమ్ సర్కార్. 2017 నుంచి 2022 వరకు దాదాపుగా 500 మంది ఉత్తర కొరియా నుంచి పారిపోయారు. వారి నుంచి సేకరించిన వివరాలతో 450 పేజీల నివేదిక తయారు చేసింది దక్షిణ కొరియా. అయితే ఈ ఆరోపణలను ఉత్తర కొరియా ఖండించింది. తమ పాలనను పడగొట్టే విధంగా కుట్రలో భాగంగా ఈ నివేదిక వచ్చిందని విమర్శించింది. బహిరంగ ఉరి శిక్షలు, చిత్ర హింసలు, ఏకపక్ష అరెస్టులు ఇలా ఉత్తకొరియాలో అరాచక పాలన కారణంగా ప్రజలు హక్కులు హననానికి గురవుతున్నాయని నివేదిక వెల్లడించింది. ఉత్తర కొరియా సరిహద్దుల్ని దాటేందుకు ప్రయత్నించి పట్టుబడిన వారిని ఉరి తీసినట్లు నివేదిక పేర్కొంది. ఉత్తర కొరియా తన అణ్వాయుధ, క్షిపణి సామర్థ్యాన్ని పెంచుకునేందుకు ప్రయత్నిస్తుంది తప్పితే.. ప్రజలు జీవితాన్ని పట్టించుకోవడం లేదని దక్షిణ కొరియా ఆరోపించింది. ఉత్తర కొరియా నిర్బంధం తట్టుకోలేక దాదాపుగా 34,000 మంది దక్షిణ కొరియాలో స్థిరపడ్డారు.

## అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణం

(మొదటిపేజీ తరువాయి)

ఎటువంటి ఇబ్బందులు రాకుండా ఏర్పాట్లు చేశారు.

**భక్తులకు సమగ్ర సమాచారం అందిస్తే ఉత్సవాలు విజయవంత**

మైనట్లేనని, గతంలో 5 సమాచార కేంద్రాలను 25 ఏర్పాటు చేపించి భక్తుల కోసం ప్రత్యేకంగా మల్టీ కలర్ సమాచార కరపత్రాలను తయారు చేపించారు. ప్రతి ఒక్కరికి తలంబ్రాలు అందాలని 175 క్వింటాలు తలంబ్రాలు సిద్ధం చేశారు. గతంలో 15 కేంద్రాలు మాత్రమే తలంబ్రాలు కొరకు ఏర్పాటు చేసేవారు. ఈ సంవత్సరం దాదాపు 80 తలంబ్రాలు కేంద్రాలు ఏర్పాటు చేపించారు. సెక్టార్లో భక్తులు ఇబ్బంది పడకుండా ప్రతి సెక్టార్ కు రెవెన్యూ, పోలీస్ అధికారులతో పాటు జిల్లా అధికారులను నియమించారు. పట్టణంలో పార్కింగ్ ప్రాంతాల సమాచారం భక్తులు తెలుసుకునే విధంగా ముందుండి అవగాహన కల్పించారు. సమాచార శాఖ ద్వారా 25 సమాచార కేంద్రాలు ఏర్పాటుతో పాటు కళ్యాణ మండపం నుండి పట్టణం మొత్తం రామ నామం వినిపించే విడిగా మైక్‌లు ఏర్పాటు చేపించారు. ఎస్పీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోలీస్ బలగాలను ఏర్పాటు చేశారు. వేడుకలు అంగరంగ వైభవంగా, అద్భుతం భక్తి భావంతో జరగడం పట్ల జిల్లా కలెక్టర్ అనుదీప్ హర్షం వ్యక్తం చేశారు. వేడుకలు నిర్వహణలో భాగస్వాములైన ప్రతి ఒక్కరికి ఆయన ధన్యవాదాలు



తెలిపారు. ఎమ్మెల్సీ తాతా మధు, దేవాదాయ శాఖ కమిషనర్ అనిల్ కుమార్, భద్రాచలం శాసనసభ్యులు పొదెం వీరయ్య, ఖమ్మం కలెక్టర్ వీపీ గౌతం, ఐటిడిఎ పిఓ గౌతమ్ పోట్రూ, ఖమ్మం జడ్పీ చైర్మన్, లింగాల కమల్ రాజు, దేవస్థానం ఈవో, ఎస్పీ, భద్రాద్రి సబ్ కలెక్టర్ , ఏఎస్పీ తదితరులు పాల్గొన్నారు.

## తమిళనాట 'పెరుగు'పై రగడ..

(మొదటిపేజీ తరువాయి)

ఆఫ్ ఇండియా తాజాగా పాల సంఘాలు, పాల ఉత్పత్తిదారులకు ఒక ఉత్తర్వు జారీ చేసింది. పెరుగు ప్యాకెట్లపై ఇంగ్లీష్లో కర్డ లేదా స్థానిక భాషల్లో పేర్కొనే లేబుల్ను ఇకపై హిందీ భాషలో 'దహీ'గా పేర్కోవాలని ఆదేశించింది. పాల పదార్థాలైన వెన్న, జున్ను ప్యాక్లను కూడా హిందీలోనే పేర్కోవాలని సూచించింది. బ్రాకెట్లలో స్థానిక భాషల్లో పేర్లు ఉండవచ్చని పేర్కొంది. కాగా, జాతీయ ఆహార భద్రతా సంస్థ జారీ చేసిన ఈ ఉత్తర్వుపై తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్ మండిపడ్డారు. హిందీయేతర రాష్ట్రాలపై బలవంతంగా హిందీని రుద్దే చర్య అని విమర్శించారు. పెరుగు ప్యాకెట్లను కూడా స్థానిక భాషల్లో కాకుండా హిందీలో లేబుల్ చేయాలంటూ నిర్దేశించే స్థాయికి చేరడం బలవంతంగా హిందీని విధించడమేనని కేంద్ర ప్రభుత్వాన్ని దుయ్యబట్టారు. మాతృభాషలను నిర్వీర్యం, నిర్లక్ష్యం చేసేవారిని దక్షిణాది నుంచి శాశ్వతంగా బహిష్కరిస్తామని ట్విట్టర్లో హెచ్చరించారు. మరోవైపు కేంద్ర ఫుడ్ సేఫ్టీ సంస్థ జారీ చేసిన ఈ ఉత్తర్వును తమిళనాడు బీజేపీ అధ్యక్షుడు కే అన్నామలై కూడా తప్పుపట్టారు. స్థానిక భాషలకు వ్యతిరేకంగా ఉన్న ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలంటూ కేంద్ర ప్రభుత్వానికి రాసిన ఒక లేఖలో కోరారు. తమిళనాడు, కర్ణాటకకు చెందిన పాల ఉత్పత్తిదారులు, పాల సంఘాలు కూడా దీనిపై తీవ్రంగా మండిపడ్డాయి. పెరుగును స్థానిక భాషలోనే పేర్కొంటామని 'దహీ'గా హిందీలో లేబుల్స్‌పైముద్రించబోమని స్పష్టం చేశాయి.

## మాజీ ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడును కలిసిన కుప్పం నాయకులు



కుప్పం, మార్చి 30, మనం న్యూస్: కుప్పం మున్సిపాలిటీ సంబంధించి నియోజకవర్గ ఇంచార్జి పి ఎస్ మునిరత్నంమరియు కుప్పం మాజీ సర్పంచ్ గోపినాథ్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సత్యేంద్ర శేఖర్ హైదరాబాద్ లో మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నివాసంలో కలిసి కుప్పంలో జరుగుతున్న అక్రమ కేసులు, అవినీతి అక్రమాలు, అవకతవకలు గురించి తెలిపారు ఆయన సానుకూలంగా స్పందించి ఎవరు భయపడవద్దని హిత బోధ చేశారు

## శ్రీ ప్రసన్న పెద్దపల్లి గంగమ్మ అమ్మవారు దేవస్థానంలో ఘనంగా అన్నదానం



కుప్పం, మార్చి 30, మనం న్యూస్: కుప్పం కొత్తపేటలో నెలకొని ఉన్న శ్రీ ప్రసన్న పెద్దపల్లి గంగమ్మ అమ్మవారి జాతర ప్రతి సంవత్సరానికి ఒకసారి 15 రోజులు పాటు జాతర ఘనంగా నిర్వహిస్తారు. ఈ సందర్బంగా అమ్మవారిని దర్శించుకోవడానికి వచ్చే భక్తులకు ప్రతిరోజు ఘనంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఆలయ ధర్మకర్త శివకుమార్ తెలిపారు.

## శ్రీ అన్నపూర్ణంబ శ్రీ కాశీవిశ్వేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు



రామకుప్పం, మార్చి 30, మనం న్యూస్ : రామకుప్పంలో నెలకొని యున్న శ్రీ అన్నపూర్ణంబ సామెత శ్రీ కాశీవిశ్వర స్వామి ఉత్సవాలు మార్చి 30 తేదీ గురువారం నుండి ఏప్రిల్ 10 తేదీ సోమవారం వరకు ఉత్సవాలు జరుగుతున్నట్లు సంస్థాన కర్త పీ. వి సీతాపతి మరియు ఆలయదర్మకర్త సజ్జల కోదండరెడ్డి తెలిపారు 30 వతేది రాత్రి రైతు సంఘం వారిచే స్వామివారి ఉత్సవాలు 31 తేదీ బ్రాహ్మణ సంఘంచె ఉత్సవం ఏప్రిల్ 1 వతేది ఆర్యవైశ్య సంఘం వారిచే 2 వతేది విశ్వబ్రహ్మ సంఘం వారిచే 3 వతేది కె. వెంకటరమణనాయుడుచే 4 వతేది జ్యోతి నగర వైశ్యలు 5 వతేది రాథోత్సవం సజ్జల కుటుంబ సభ్యులు 6 వతేది లెట్ కైకలకుటుంబ సభ్యులు 7 వతేది విశ్వనాథయ్య కుటుంబం 8 తేదీ ఆర్ సోమశేఖర్ బి. వి నాగరాజు కుటుంబం 10 వతేది మిట్టపల్లి చిన్నారెడ్డిగారి కుటుంబం చె ఉత్సవాలుతో పాటు తీర్థప్రసాదాలు వితరణ చేయబడుతుందని తెలిపారు

## ధ్వజారోహణంతో వైభవంగా శ్రీ కోదండరామ స్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభం



చంద్రగిరి, మార్చి 30, మనం న్యూస్ : చంద్రగిరిలోని స్థానిక పాతపేట శ్రీకోదండరామ స్వామివారి ఆలయంలో గురువారం ఉదయం ధ్వజారోహణంతో వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిం చారు. ఇందులో భాగంగా సకలదేవతలను బ్రహ్మోత్సవాలకు ఆహ్వానిస్తూ ఉదయం 7.45 నుండి 8.15 గంటల మధ్య మేష లగ్నంలో ధ్వజారోహణం ఘట్టాన్ని నిర్వహించారు. ఇందులో గరుత్మంతుని చిత్రంతో కూడిన ధ్వజపటానికి అర్చకులు ప్రత్యేక పూజలు చేపట్టారు. అనంతరం అర్చకుల వేదమంత్రోచ్చారణలు, భక్తుల రామనామస్మరణ మధ్య ధ్వజపటాన్ని ధ్వజస్తంభంపైకి అధిష్టింపచేశారు. కంకణభట్టార్ శ్రీనివాసభట్టార్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈవో దేవేంద్ర బాబు, ఏఈవో శ్రీ పార్థ సారధి, సూపరిండేంట్ శ్రీనివాసులు, టెంపుల్ అధికారి గోపాల కృష్ణ, భక్తులు పాల్గొన్నారు.

## పిఈఎస్ వైద్య కళాశాలలో యూజీ, పీజీ విద్యార్థులకు పరిశోధన కార్యక్రమం





కుప్పం, మార్చి 30, మనం న్యూస్: పి ఈ యెస్ వైద్య కళాశాల, కుప్పం నందు వైద్య, అనుబంధ విభాగాలకు చెందిన యుజిరియు పిజి విద్యార్థుల నైపుణ్యాభివృద్ధి కోసం రీసర్చ్ మెథడాలజి (పరిశోధన విధానం) పై మూడు రోజుల రాష్ట్ర స్థాయి వర్క్‌షాపును 3 రోజులు 28 నుండి 30 మార్చి 2023 వరకు నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ ఈ వర్క్‌షాపును 6 క్రెడిట్ ఆవర్స్‌ను ప్రదానం చేసింది. వివిధ విభాగాలకు చెందిన సుమారు 156 మంది విద్యార్థులు ఈ రీసర్చ్ మెథడాలజి వర్క్‌షాపులో శిక్షణ పొందారల. పరిశోధన చేయడానికి అవసరమైన సంభావిత స్పష్టత మరియు ఆచరణాత్మక నైపుణ్యంపై దృష్టి పెట్టారు. ఈ వర్కుషాపుకు ఆంధ్ర ప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ కు చెందిన డాక్టర్ సుబ్బారెడ్డి అద్వర్యంలో నిర్వహించ బడినది. పిఈఎస్ఐఎంఎస్ఆర్ మెడికల్ డైరెక్టర్ డా. సురేష్ కృష్ణ మూర్తి ఈ ఈవెంట్ను ప్రోయాక్టివ్‌గా సమర్థించారు. రిసోర్స్ ఫ్యాకల్టీగా వర్క్షాప్లో పాల్గొన్నారు. నేషనల్ మెడికల్ కమీషన్ మరియు ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ నిర్దేశించిన తప్పనిసరి పాఠ్యాంశాలు మరియు వృత్తిపరమైన అవస రాలకు అనుగుణంగా గ్రూప్ కార్యకలాపాలతో రీసెర్చ్ మెథడాలజీ వర్క్ షాప్ కోసం 16 సెషన్లు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీన్, ప్రిన్సిపాల్ డా.హెచ్.ఆర్.కృష్ణారావు గృ పాల్గొని, విద్యార్థులు తమ పోస్ట్ గ్రాడ్యుయేట్ డిగ్రీని ముగించడానికి సంబంధిత పరిశోధనలు నిర్వహించి వాటిని ప్రచురించేలా శిక్షణనిచ్చేందుకు ఈ వర్క్‌షాప్ ఒక అడుగు అని హైలైట్ చేశారు. ఈ వర్క్‌షాపును విజయవంతం చేయడంలో కృషి చేసిన సంస్థాగత పరిశోధనా కమిటీ సభ్యులు డా.చిత్రా నాగరాజ, ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ ప్రవీణ్ కుమార్ మరియు ఇతర సహాయక సిబ్బందిని ఆయన అభినందించారు.

# కన్నుల పండుగగా సీతారాముల కళ్యాణం













శ్రీకాళహస్తి, మార్చి 30, మనం న్యూస్: శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం కు అనుబంధమైన ఆలయము శ్రీ సీతారాముల వారి కళ్యాణోత్సవము అంగరంగ వైభవంగా దేవస్థానం నిర్మించింది ముందుగా శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం శ్రీ సీతారాముల వారికి దేవస్థానం నుంచి పట్టు వస్త్రాలు తీసుకువచ్చి విశేషమైన అలంకరణ నిర్వహించి నెహ్రూ వీధిలో వేదిక ఏర్పాటుచేసిన కళ్యాణ వేదికపై శ్రీ సీతారాములు వారిని విగ్రహాలను ఏర్పాటు చేశారు అనంతరం శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం పాలకమండలి చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు దంపతులు మరియు శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం ఈవో కె.విసాగర్ బాబు .దంపతులు ఆధ్వర్యంలో శ్రీ సీతారాముల వారి కళ్యాణోత్సవ వేదమంత్రాలతో మంగళ వాయిద్యాలతో అతి వైభవంగా దేవస్థానం నిర్వహించింది. పాలకమండలి చైర్మన్ మాట్లాడుతూ శ్రీకాళహస్తిలో ఎప్పుడు లేని విధంగా శ్రీకాళహస్తి దేవస్థానం ఆధ్వర్యంలో నెహ్రూ వీధిలో వెలసిన పద్దెర్లు వేసి శ్రీ సీతారాముల వారి అలంకరణ చేసి మహా అద్భుతంగా సీతారాముల వారి కల్యాణోత్సవం వైభవంగా జరిగింది ఈ కల్యాణోత్సవం ఉత్సవాన్ని శ్రీకాళహస్తి పట్టణ ప్రజలు ఎంతో సంతోషంగా వీక్షించారు ప్రారంభం నుంచి కళ్యాణం ఘట్టం పూర్తి అయ్యేంతవరకు ఆనందంగా వీక్షించారు అదే విధంగా స్వామివారి తలంబ్రాలు, పసుపు దారం భక్తులులు ఇవ్వడం జరిగింది. గతంలో కనీసం 50 మంది కూడా కల్యాణోత్సవం వీక్షించేవారు కాదు ఇదే మార్గాన్ని రాబోయే రోజుల్లో కూడా విభవంగా నిర్మించాలని ప్రణాళికలు సిద్ధం చేస్తామని తెలియజేశారు భక్తులందరూ కూడా స్వామి వారి ప్రసాదం పానకం, వడపప్పు, కజయం, పులిహోర,దద్దోజనం భక్తులకు ప్రసాదం వితరణ చేశారు. దేవస్థానం ఈవో మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా జరిగిందని శ్రీకాళహస్తి వాస్తవ్యులు చెప్తున్నారు ఇప్పుడు ఇంత వైభవం జరగడానికి పాలక మండలి కారణం ఈ విధంగా భక్తులు అందరూ రావడం చాలా సంతోషంగా ఉంది తెలియజేశారు. ఈ కళ్యాణోత్సవం కార్యక్రమంలో శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం పాలకమండలి చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు దంపతులు మరియు శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం ఈవో కె.విసాగర్ బాబు .దంపతులు మరియు శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి గారి కుమార్తె బియ్యపు పవిత్ర పాల్గొన్నారు. మరియు పాలకమండలి సభ్యులు కొండూరు సునీత, రమాప్రభ, లక్ష్మి, పసల సుమతి, ప్రత్యేక ఆహ్వానిత సభ్యులు చింతామణి పాండు, శ్రీదేవి, దేవస్థాన అధికారులు ఏ ఈ ఓ లోకేష్ రెడ్డి, సూపర్డెంట్ నాగభూషణం,ఏఈ కిషోర్, టెంపుల్ ఇన్స్పెక్టర్, హరి యాదవ్, సబ్ టెంపుల్స్ ఇంచార్జ్ లక్ష్మయ్య, దేవస్థాన సిబ్బంది హరికృష్ణ, సుదర్శన్ రెడ్డి, రజిని ఆలయ అర్చకులు శ్రీనివాస శర్మ, వేద పండితులు బాల సుబ్రహ్మణ్యం, ఆంజనేయ శర్మ,పట్టణ ప్రముఖులు భాస్కర్ ముదిరాజ్, ఆనంద్ గుప్తా, భాస్కర్ రెడ్డి, కుమార్, మురళి,హరి నాయుడు సెన్నేరు కుప్పం శేఖర్, కంట ఉదయ్, వెంకటసుబ్బయ్య, పసాల కుమార్, బాల గౌడ్, తదితరులు పాల్గొన్నారు

**బంగారుపాలెంలో....**

చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాళ్యం మండలంలోని చీకూరుపల్లి గ్రామంలో వెలసిన శ్రీ కోదండరాముల వారి దేవాలయం లో శ్రీరామనవమి సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి పండితరత్న బిరుదాంకితులు పాణ్యం శ్రీనివాస శర్మ మంత్రోచ్చారణ మధ్య సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం ముత్యాల తలంబ్రాలు సీతారాములవారికి పోశారు.అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు.ఉదయం అభిషేఖానికి ఏ వెంకటేష్ కుటుంబం,కల్యాణోత్సవానికి టీ అంగడి కృష్ణయ్య కుటుంబం ఉబయధారులుగా వ్యవహరించారు అనంతరం మండలంలోని తగ్గివారిపల్లి గ్రామపంచాయతీ పరిధిలో స్థానిక సర్పంచి వాణి ప్రియ ఆధ్వర్యంలో సాంప్రదాయ ప్రకారం పానకము అందించారు. అంతకుముందు మండలంలోని మహిళా భక్తులు శ్రీరామ నవమి సందర్భంగా ఆలయాల్లో పూజలు అభిషేకాలు నిర్వహించారు. ఆలయానికి తరలివచ్చిన భక్తులకు ఆలయ సిబ్బంది మహిళలకు పసుపు కుంకుమ ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి సన్నిధిలో

## రాష్ట్ర జల వనురుల శాఖ మంత్రి అంబటి రాంబాబు





కాణిపాకం, మార్చి 30, మనం న్యూస్: శ్రీ స్వామి వారిని దర్శించుకున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇరిగేషన్ శాఖ మంత్రివర్యులు అంబంటి రాంబాబు గారు, కుటుంబ సమేతంగా స్వామి వారిని దర్శించుకున్నారు, వీరితోపాటు పూతలపట్టు శాసనసభ్యులు ఎమ్మెస్ బాబు గారు, మరియు చిత్తూరు శాసనసభ్యులు జంగాలపల్లి శ్రీనివాసులు గారు, స్వామివారిని దర్శించుకున్నారు. వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేసి అనంతరం ఆలయ అలంకార మండపంలో వేద పండితులచే ఆశీర్వచనం చేసిస్వామి వారి తీర్థ ప్రసాదాలు శేష వస్త్రాలు చైర్మన్ మోహన్ రెడ్డి పూతలపట్టు శాసనసభ్యులు ఎమ్మెస్ బాబు అందజేశారు అనంతరం విలేకరులతో మాట్లాడుతూ కుటుంబ సమేతంగా కాణిపాకం స్వామి దర్శించుకోవడం నా పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్న శ్రీరామనవమి సందర్భంగా ఒంటిమిట్ట కోదండరామస్వామి దర్శించుకున్నాను ఈ రెండు ప్రధాన ఆలయాలు దర్శించుకోవడం చాలా ఆనందంగా ఉంది ఈ కార్యక్రమంలో ఆలయఏఈఓ విద్యాసాగర్ రెడ్డి సూపర్డెంట్ లు శ్రీనివాస్, కోదండపాణిటెంపుల్ ఇన్స్పెక్టర్ బాలాజీ నాయుడు ఇరిగేషన్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వినాయకుని సన్నిధిలో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వి సుజాత



కాణిపాకం, మార్చి 30, మనం న్యూస్: శ్రీ స్వామివారిని దర్శించుకున్న ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ . సుజాత గారు, స్వామి వారిని దర్శించుకున్నారు, వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేసిన ఆలయ ఏఈఓ విద్యాసాగర్ రెడ్డి, ఈ కార్యక్రమంలో సీ.ఐ శ్రీనివాసులు రెడ్డి, ఐరాల ఎమ్మార్వో, సూపరింటెండెంట్ కోదండపాణి, టెంపుల్ ఇన్స్పెక్టర్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

## 5న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి


- **దడాల సుబ్బారావు**
- **ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు**



బుచ్చినాయుడు కండ్రిగ, మార్చి 30, మనం న్యూస్: కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పేదలపై భారాలు వేస్తూ కార్పొరేట్ కంపెనీలకు, ధనవంతులకు, వ్యాపారవేత్త లకు లాభాలు కలుగజేసే విధంగా ప్రజల సొమ్మును కట్టబెడుతున్నారని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు దడాల సుబ్బారావు తీవ్రంగా విమర్శించారు. మోడీ ప్రభుత్వానికి నిరసనగా ఏప్రిల్ నెల 5వ తేదీన ఢిల్లీలో రామ్ లీలా మైదానం లో జరిగే సంఘర్ష ర్యాలీకి జిల్లాలోని వ్యవసాయ కూలీలు, రైతులు, కార్మికులు, పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరుతూ స్కూటర్ ర్యాలీని బుచ్చినాయుడు కండ్రిగ లో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు దండాల సుబ్బారావు, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు దాసరి జనార్ధన్, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వంద వాసి నాగరాజులు జండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా దడాల సుబ్బారావు, వందవాసి నాగరాజు, దాసరి జనార్ధన్ లు మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నందున దానికి నిరసనగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం, సిఐటియు, ఇతర ప్రజా సంఘాలు సంయుక్తంగా ఏప్రిల్ 5వ తేదీన ఢిల్లీలో రామ్ లీలా మైదానంలో రైతు సంఘర్షణ ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని తెలిపారు. నరేంద్ర మోడీ కాకులను కొట్టి గద్దలకు వేసినట్టు సామాన్య ప్రజల వద్ద అధిక ధరలు పెంచి కార్పొరేట్ కంపెనీల యజమానులకు కట్టబెడుతూ, దేశంలో వ్యవసాయ పంటలకు మద్దతుల లేకుండా, కూలీలకు కనీస వేతనం లేకుండా, కార్మికులకు కనీస వేతన చట్టం చేయకుండా, అన్యాయం చేస్తున్నారని విమర్శించారు,

## పేద ప్రజల ఆకలి దాహార్తి తీర్చడమే అన్న క్యాంటీన్ లక్ష్యం

- **టీడీపీ ప్రెసిడెంట్ సుబ్బానాయుడు....**



గుడిపాల, మార్చి 30, మనం న్యూస్: పేద ప్రజల ఆకలి తీర్చడానికి మండలంలో అన్న క్యాంటీన్ నిర్వహించినట్లు మండల పార్టీ అధ్యక్షుడు సుబ్రహ్మణ్య నాయుడు తెలిపారు. ఆయన పుట్టిన దినం సందర్భంగా పేద ప్రజల దాహార్తిని తీర్చాలని గుడిపాల మండలంలో అన్న క్యాంటీన్ నిర్వహించినట్లు ఆయన తెలిపారు.. ప్రతి పేదవాడు తమ ఆకలిని తీర్చాలని లక్ష్యంతో గురువారం అన్న క్యాంటీన్ ను ప్రారంభించినట్లు ఆయన తెలిపారు, ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ పేదలందరికీ కూడు, గూడు , నీరు అందించాలన్నదే తెలుగుదేశం పార్టీ లక్ష్యం అన్నారు. ఇందులో భాగంగానే రాష్ట్రవ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ ప్రారంభించిన అన్న క్యాంటీన్ ను చూసి ఓర్వలేక వైయస్సార్ పార్టీ నాయకులు దాడులు చేసి అన్నా క్యాంటీన్ ను మూసివేసిందన్నారు. అయితే దివంగత ఎన్టీ రామారావు ఆశయాలను నెరవేర్చే విధంగా తెలుగుదేశంపార్టీ నాయకులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి అన్నా క్యాంటీన్ ప్రారంభించారు ఇది పేదలకు వరం అన్నారు. ఇందులో భాగంగానే గుడిపాల మండలంలోని టిడిపి నాయకులు, కార్యకర్తల సహకారంతో ఈ అన్న కంటిన్యూ ప్రారంభించినట్లు ఆయన తెలిపారు ఈ అవకాశాన్ని పేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు . ఈ కార్యక్రమంలో కటారి హేమలత, కాజూరు బాలాజీ, అనిల్ కుమార్, చంద్రమోహన్, రామ భద్రపురం సర్పంచ్ హరిణి, రాష్ట్ర యువత ప్రతినిధి హేమాద్రి నాయుడు, కోమల, చిలపల్లి సర్పంచ్ అరుణ్ కుమార్, సంగీత సురేష్, జయదేవ నాయుడు మాజీ ఎంపీటీసీ రాజా, గుర్రప్ప నాయుడు, జగ్గా, చిట్టి, మురళి, గోపి టిడిపి నాయకులు కార్యకర్తలు పేద ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## ఘనంగా సీతారాముల ఉత్వాలు విగ్రహాలు ఊరేగింపు



బంగారు పాల్యం, మార్చి 30, మనం న్యూస్ : బంగారుపాలెం మండలంలోని మొగిలి వెంకటగిరి కోదండరాం స్వామి ఆలయంలో ఘనముగా సీతారాముల ఉత్సవాలు విగ్రహాలు ఊరేగింపు నిర్వహించినట్లు ఆలయ వంశపార ధర్మకర్త తులసి రామకృష్ణారెడ్డి. మండల వైస్ ఎంపీపీ శిరీష్ రెడ్డి. ప్రకాష్ వారి ఆధ్వర్యంలో గురువారం ఆలయ సాంప్రదాయ ప్రకారం ఆలయ అర్చకులు ఆధ్వర్యంలో సీతారాముల ఘనముగా పూజలు నిర్వహించారు. మొగిలి వెంకటగిరి గ్రామంలో వెలసియున్న కోదండరామ స్వామి ఆలయంలో శ్రీరామనవమి పుష్కరించుకొని సీత సంయుక్త శ్రీరామ లక్ష్మణ్ ఆంజనేయస్వామి ఉత్వాహం విగ్రహాలు సందర్భంగా పుష్పలతో అలంకరించి నాలుగు మూడ విధుల్లో వీధుల్లో ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆలయంలోని మూల విరాటల కు ప్రత్యేక అభిషేకాలు పూజలు చేసి స్వామి అమ్మవార్లను పూలమాలతో ప్రత్యేక అభిషేకము నిర్వహించారు. అలాగే మండలంలోని మొగిలి వెంకటగిరి. బీసీ కాలనీ. ఎస్సీ కాలనీ. పాలేరు గ్రామం. బంగారుపాళ్యం. ఇందిరమ్మ కాలనీ. నుండి మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తమ తమ ముక్కులను తీర్చుకున్నారు. తరలివచ్చిన భక్తులకు ఆలయ సంప్రదాయ ప్రకారం ఆలయ వంశపార ధర్మకర్త తులసి రామకృష్ణారెడ్డి. ప్రకాష్. వైస్ ఎంపీపీ శిరీష్ రెడ్డి. భక్తులకు అన్ని వసతులు ఏర్పాటు చేశారు. తల్లి వచ్చిన భక్తులకు పసుపు కుంకుమ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ ప్రకాష్ మాది చైర్మన్ రెడ్డప్ప మొగిలి వెంకటగిరి వైస్ సర్పంచి కుమార్ స్వామి గణేష రాజు దినేష్ బాబు. పలువురు భక్తులు పాల్గొన్నారు.

## తిరుపతి కోదండరామాలయంలో ఘనంగా శ్రీరామనవమి వేడుకలు



తిరుపతి(టీటీడీ),మార్చి 30, మనం న్యూస్: తిరుపతి శ్రీ కోదండరామస్వామివారి ఆలయంలో గురువారం శ్రీరామనవమి వేడుకలు ఘనంగా జరిగాయి. తెల్లవారుజామున సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి ఉదయం మూలవర్లకు అభిషేకం చేశారు. ఉదయం 8 నుండి 9 గంటల వరకు ఊంజల్ మండపంలో శ్రీ సీతారామ లక్ష్మణ సమేత హనుమంతులవారి ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం వైభవంగా నిర్వహించారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, కొబ్బరినీళ్లు, పసుపు, చందనంతో అభిషేకం చేశారు.సాయంత్రం 3 నుండి 4 గంటల వరకు పెద్దజీయర్‌స్వామి వారి మఠం నుండి అర్చకులు నూతన వస్త్రాలను తీసుకొని విమానప్రదక్షిణగా వచ్చి స్వామివారి మూలవర్లకు, ఉత్సవర్లకు సమర్పించారు. ఆ తరువాత శ్రీరామ జన్మపురాణం, ఆస్థానం నిర్వహించారు. సాయంత్రం 5.30 నుండి 6 గంటల వరకు ఊంజల్సేవ, అనంతరం ఉత్సవమూర్తులను వాహన మండపానికి వేంచేపు చేస్తారు. రాత్రి 7 నుండి 9 గంటల వరకు శ్రీరామచంద్రమూర్తి తన ప్రియభక్తుడైన హనుమంత వాహనాన్ని అధిష్ఠించి ఆలయ నాలుగు మాడ వీధుల్లో విహరించి భక్తులను కటాక్షిస్తారు.ఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈవో నాగరత్న, ఏఈవో మోహన్, సూపరింటెండెంట్ రమేష్ కుమార్, ఇతర అధికారులు, భక్తులు పాల్గొన్నారు.

## కురబలను ఎస్టీ జాబితాలో చేర్చాలి



కుప్పం, మార్చి 30, మనం న్యూస్: రాష్ట్రం లోని కురబ కులస్తులను ప్రభుత్వం ఎస్టీ జాబితాలో చేర్చాలి అని కురబ, కురవ, కురమ కుల రాష్ట్ర సంఘం రాష్ట్ర అధ్యక్షులు జబ్బాల శ్రీనివాసులు అన్నారు. గురువారం ఆయన కురబ సంఘం నాయకులతో కలిసి కుప్పంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కురబ కులస్థులు ప్రధాన వృత్తిగా గొర్రెల పెంపకం పైన ఆధారపడి, అడవులలో గొర్రెలు మేపుకుంటు జీవనాధారం పొందుతున్నారని తెలిపారు. కర్ణాటక లో కురబ కులాలను ఎస్టీ జాబితాలో చేర్చాలి అని కర్ణాటక ప్రభుత్వం కేంద్రానికి సిఫార్స్ చేసిందని తెలిపారు. మన రాష్ట్రం లో ప్రభుత్వం కురబ కులాలను ఎస్టీ జాబితాలో చేర్చాలని ఆ మేరకు కేంద్రంకు పంపాలని కోరారు. ఈ కార్యక్రమం లో కురబ సంఘం నాయకులు రామ్ కుమార్, సెల్వ రాజు, లక్ష్మీ కాంతయ్య, బసవరాజు, అప్పోజి లు రాము తదితరులు పాల్గొన్నారు

## అంబేద్కర్ జయంతి ఉత్సవాల కరపత్రిక ఆవిష్కరణ



వి కోట, మార్చి 30, మనం న్యూస్: పలమనేరు నియోజకవర్గం వి కోట మండలం కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సర్కిల్ నందు గురువారం అంబేద్కర్ జయంతి ఉత్సవాల కరపత్రాలను వి కోట మండల దళిత జేఏసీ కమిటీ సభ్యులు అవిష్కరించారు. ఈ కరపత్రాలను వి కోట మండలంలోని ప్రతి గ్రామానికి చేరవేసి ఏప్రిల్ 14 2023 వ తేదీ శుక్రవారం ఉదయం 10 గంటలకు జరగబోవు అంబేద్కర్ జయంతి ఉత్సవాలకు ప్రతి గ్రామం నుండి ప్రతి కుటుంబము నుండి అనేకమంది పాల్గొని జయంతి ఉత్సవాలను దశ దిశలు వ్యాపింప చేసే విధంగా ఒక కలియుగ పండుగలాగా జరపడానికి ప్రతి ఒక్కరు ముందుకు వచ్చి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించాలని తెలిపారు

# నేడు సంకెళ్లను తెంచుకుంటూ పుస్తకావిష్కరణ

- పాలేరు నుండి చీఫ్ సెక్రటరీగా ..
- కన్వీనర్ ఆఫ్ ఐఏఎస్ ఫోరం డాక్టర్ సిద్దోజి రావు
- కూలీ కుమారుడు ఐఏయస్
- రిటైడ్ జడ్జి గుర్రప్ప



తిరుపతి ప్రెస్ క్లబ్, మార్చి 30, మనం న్యూస్: శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ ఆడిటోరియం లో నేడు 31వ తేదీ శుక్రవారం సాయంత్రం 5 గంటలకు వుమ్మడి తెలుగు రాష్ట్రల మాజీ చీఫ్ సెక్రటరీ కాకి మాధవరావు (ఐఏఎస్) ఆత్మకథ సంకెళ్లను తెంచుకుంటూ పుస్తకావిష్కరణ ను జయప్రదం చేయాలని పలు ప్రభుత్వ సంస్థ ఉద్యోగుల నాయకులు తెలిపారు . స్థానిక ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో బుధవారం కన్వీనర్ ఆఫ్ ఐఏఎస్ ఫోరం )డాక్టర్ సిద్దోజి రావు మాటలాడుతూ పాలేరునుండి చీఫ్ సెక్రటరీ గా ఎలా ఎదిగారన్నది, తన జీవిత పుస్తకాన్ని నేడు ఆవిష్కరించనున్నారని ,ఈ కార్యక్రమానికి అందరూ విచ్చేయాలని కోరారు.అలాగే రిటైడ్ జడ్జి గుర్రప్ప మాట్లాడుతూ మాధవరావు ఓ తండ్రి కూలి పని చేస్తూ తన కుమారుడిని ఐఏఎస్ వరకు చదివించడం ,ఆ కాలంలో ఎంత కష్టమో అదేవిధంగా తను అంతచదువు చదవడం అంత స్థాయికి ఎదగడం అతని తల్లిదండ్రులు పడ్డ కష్టము , ఆస్థాయికి ఎదిగారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ పుస్తావిష్కరణ కార్యక్రమానికి

ముఖ్య అతిథులుగా అంబేద్కర్ మనుమడు ప్రకాష్ అంబేద్కర్ మరియు ప్రొఫెసర్ రాజారెడ్డి , ప్రిన్సిపల్ సెక్రెటరీ సునీత , ఏపీ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ ప్రవీణ్ కుమార్ తదితర ప్రముఖులు విచ్చేస్తున్నట్టు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో (ఎస్ ఎస్ డి లీడర్ ) సురేష్ , (టిటిడి ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్) ప్రసాదరావు , ఇ.గోపి ,సీనియర్ పాత్రికేయులు నాగరాజు , సమతా సైనిక్ దళ్ క్రమశిక్షణ విభాగం చైర్మన్ కే. రాధాకృష్ణ , ఎస్ ఎస్ డి అధ్యక్షులు సురేష్ , భాస్కర్ , భాస్కర్, జి.సుధాకర్ , కృష్ణమూర్తి, శ్రీనివాసరావు, బ్లూ వింగ్స్ గిరి, విసికె రమేష్ తదితరులు పిలుపునిచ్చారు.

## ప్రభుత్వ పాలిటెక్నిక్ విద్యార్థులు ఎన్ఎస్ఎస్ కార్యక్రమం

- ప్రిన్సిపాల్ డాక్టర్ ఎంఎస్ సుకుమార్




చంద్రగిరి, మార్చి 30, మనం న్యూస్ : మండల పరిధి. అగరాల ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు ఎన్ఎస్ఎస్ కార్యక్రమం ప్రిన్సిపాల్ ఎమ్మెస్ డాక్టర్ సుకుమార్ ఆధ్వర్యంలో ముగింపు సభ ఘనంగా నిర్వహించారు. గురువారం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు ఎన్ఎస్ఎస్ యూనిట్ మామండూరు గ్రామాన్ని దత్తత తీసుకొని ఏడు రోజులు ప్రత్యేక శిబిరాన్ని విజయవంతంగా పూర్తి చేసినందుకు విద్యార్థులను అభినందిస్తూ, గ్రామ పెద్దలకు మరియు గ్రామస్తులకు ప్రిన్సిపాల్ ఎం ఎస్ సుకుమార్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ షేక్ పజిల్లా అహ్మద్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ముందుగా గాంధీజీ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. అనంతరం దీపం వెలిగించారు. సర్పంచ్ మాట్లాడుతూ మామండూరు గ్రామాన్ని దత్తత తీసుకొని గ్రామ పరిసర ప్రాంతాలను వీధులను తాగునీటి ట్యాంకులను శుభ్రపరిచి, పర్యాయవరణ పరిరక్షణలో భాగంగా 50 మొక్కలు నాటినందుకు విద్యార్థులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ క్రమంలో గ్రామ పెద్ద ముని కృష్ణారెడ్డి మాట్లాడుతూ మహిళా శిశు సంక్షేమం, అంటూ వ్యాధుల నిర్మూలన వంటి అంశాలపై అవగాహన సదస్సులు నిర్వహించి హెల్త్ క్యాంప్ ఏర్పాటు చేసి, గ్రామ ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు అందజేసినందుకు ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎన్. సుభాష్ చంద్రబోస్ మాట్లాడుతూ ప్రత్యేక శిబిరంలో భాగంగా వాలంటీర్లు నిర్వహించిన అధికారిక విద్యా లేదా సాధారణ ఉద్యోగం లేని 15 నుంచి 29 సంల వయస్సు గల వ్యక్తుల సర్వేకు సహకరించిన గ్రామ ప్రజలకు, గ్రామ సర్పంచ్ గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు శంకర్, కృష్ణవేణి. ఆర్. గోవర్ధన్ నాయుడు, మోహన్ బాబు, విద్యార్థులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## తాళం వేసి ఉన్న ఇంట్లో చోరీ

మదనపల్లె, మార్చి 30, మనం న్యూస్ క్రైమ్: తాళం వేస ఉన్న ఇంట్లో గుర్తుతెలియని వ్యక్తులు చొరబడి రూ.1.50 లక్షలు విలువ చేసే బంగారు నగలు, వెండి సామాగ్రిని అపహరించుకుని వెళ్లారు. ఈ సంఘటన మదనపల్లె పట్టణంలో ఈనెల 29వతేదీ జరిగింది. పోలీసుల కథనం మేరకు స్థానిక నీరుగట్టువారిపల్లెలోని కప్పలవారివీధికి చెందిన నాగరాజు చేనేత కార్మికుడుగా పనిచేస్తాడు. ఇతని భార్య మధ్యాహ్నం ఇంటికి తాళం వేసుకుని పిల్లలకు భోజనం తీసుకుని పాఠశాలకు వెళ్లింది. ఈ సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు ఇంట్లోకి చొరబడి బంగారు నగలు, వెండి సామాగ్రి అపహరించుకుని వెళ్లారు. పిల్లలకు భోజనం పెట్టి తిరిగి ఇంటికి వచ్చిన నాగరాజు భార్య ఇంట్లో చోరీ జరిగినట్లు గుర్తించి భర్తకు సమాచారం ఇచ్చింది. ఆమె భర్త బుధవారం రాత్రి ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నామని ఎస్ఐ చంద్రమోహన్ తెలిపారు.

## పూడి గ్రామంలో కనువిందుగా పండరి భజన

తొట్టంబేడు, మార్చి 30, మనం న్యూస్: మండలంలోని పూడి గ్రామంలో శ్రీరామనవమి పండగను పురస్కరించుకుని అరుంధతి వాడ భజన బృందం పండరి భజనలను ఘనంగా గ్రామ శివారులో ఉన్న వేమలమ్మ గుడి వద్ద ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైయస్సార్సీపి పార్టీ గ్రామ ఇంచార్జీ చెరకు.నరసింహనాయుడు ఆధ్వర్యంలో జరిగింది. గ్రామస్తులు అందరూ పండగ పర్వదినాన భజన కార్యక్రమాన్ని తిలకించారు.ఈ కార్యక్రమంలో గ్రామ వాలంటీర్లు భజన బృందానికి మజ్జిగలు,జ్యూస్లు ప్యాకెట్లులు సప్లై చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు,నాయకులు,వాలంటీర్లు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అభయాంజనేయ సేవలో నరేష్



మదనపల్లి, మార్చి 30, మనం న్యూస్ ప్రతినిధి : సీతారాముల చల్లని చూపులు ప్రతి ఇంటా నిండాలని...శాంతి, సౌభాగ్యం, సుఖసంతోషాలతో పాటు ఆరోగ్యాలతో నింపాలని మాజీ ఎమ్మెల్సీ బి.నరేష్ కుమార్ రెడ్డి ఆకాంక్షించారు. అన్నమయ్య జిల్లా మదనపల్లి శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం లో పూజలు చేసిన నరేష్ కుమార్ రెడ్డి సీతా రాముల జీవితం ఆదర్శ పాయమని,నిజాయితీ తో సన్మార్గంలో ప్రతి మానవాళి నడవాలని నరేష్ కుమార్ రెడ్డి ప్రార్థించారు .తరిగొండ వెంగమాంబ కూడలిలో నెలకొన్న శ్రీ అభయాంజనేయ స్వామి ని దర్శించుకొని, తీర్థప్రసాదాలు అందుకున్నారు.. ఈ కార్యక్రమం లో ఆలయ ప్రదాన అర్చకులు,భక్తులు, ప్రజలు పాల్గొన్నారు.

## నిబంధనలు మేరకే మద్యం విక్రయించాలి

గుడిపాల, మార్చి 29, మనం న్యూస్: ప్రభుత్వ నిబంధనలు మేరకే మద్యం విక్రయాలు జరపాలని ఎక్సైజ్ హెడ్ కానిస్టేబుల్ వెంకటేష్,పరమేశ్వరన్ తెలిపారు. గురువారం గుడిపాల మండలంలోని రెట్టగుంట ప్రభుత్వ మద్యం షాపులను డిపో మేనేజర్ దయాసాగర్ ఆదేశాలు మేరకు ఆయన తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మార్పీ రేట్లు కన్నా ఎక్కువ అమ్మినట్లయితే అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. మద్యం అమ్మగా వచ్చిన నగదును మరుసటి రోజు బ్యాంకులో తప్పనిసరిగా జమ చేయాలన్నారు. షాపు నందు మద్యం నిల్వ ఉన్న స్టాక్ను ప్రతి బాక్స్ ను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఆన్లైన్లో ఉన్న స్టాక్ కి తనిఖీ సమయంలో ఉన్న స్టాక్ సరిచేసి చూడగా సక్రమంగా ఉన్నట్లు తెలిపారు.21 సంవత్సరాలు పైబడిన వారికి మద్యం విక్రయించాలని సిబ్బందికి సూచించారు

## రాళ్ళ గంగమాంబ బ్రహ్మోత్సవాలు



కుప్పం, మార్చి 30, మనం న్యూస్: తిరుపతిలో మంత్రి వర్యులు శ్రీ.పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ,ఎమ్మెల్సీ కెఆర్జె భరత్ ఆధ్వర్యంలో గుడుపల్లి మండలంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ప్రసన్న రాళ్ళ గంగమాంబ బ్రహ్మోత్సవాలు సందర్భంగా అమ్మ వారి ఆహ్వాన పత్రికను ఆవిష్కరించడం జరిగింది. ఈకార్యక్రమంలో వైస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు


# మదనపల్లిలో కనుల పండుగగా శ్రీరామ నవమి వేడుకలు

- పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే
- కురవంకలోని సీతారాముల కల్యాణోత్సవంలో పాల్గొన్న సర్పంచ్ చలపతి దంపతులు



మదనపల్లి, మార్చి 30, మనం న్యూస్ ప్రతినిధి: మదనపల్లి నియోజకవర్గంలో గురువారం జరిగిన శ్రీరామనవమి వేడుకలు కనుల పండుగగా జరిగాయి. పట్టణంలోని అమ్మినేని వీధిలోని శ్రీ కోదండ రామస్వామి ఆలయంలో అత్యంత వైభవంగా సీతా రాముల వారి కళ్యాణోత్సవం జరిగింది. మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జోలపాలెం భవాని ప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా పూజా కార్యక్రమాలు జరిగాయి. మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి, కౌన్సిలర్ గిరిజా సాయి శేఖర్ రెడ్డి, కాలనీ వాసులు ఈ పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. కుమారపురంలో జరిగిన పూజా కార్యక్రమంలో ఎమ్మెల్యే నవాజ్ భాషా పాల్గొని స్వామి వారిని దర్శనం చేసుకున్నారు. కురవంక గ్రామ పంచాయతీ నందు గల రామాలయం ఆలయంలో సీతా రాముల కల్యాణోత్సవం ఘనంగా నిర్వహించారు.. శ్రీరామనవమి పండుగ సందర్భంగా కురువంకలోని అమ్ములు స్వగృహం నుండి కురవంక సర్పంచ్ పసుపులేటి చలపతి, మాజీ సర్పంచ్ పార్వతమ్మ వారి కుమారుడు శశి కుమార్, లావణ్యలను మంగళ వాయిద్యాల నడుమ రామాలయ దేవాలయం వరకు సాంప్రదాయ బద్ధంగా సీతారాముల కళ్యాణోత్సవానికి ఆహ్వానించారు.. రామాలయం ముందు సర్పంచ్ కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి శ్రీ రాముడి ఆశీస్సులు పొంది తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం నూతనంగా నిర్మించబడిన శ్రీ రామ భజన మందిరం నందు సీతారాముల కల్యాణోత్సవంలో కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ఆలయ పూజారి చే సంప్రదాయబద్ధంగా సీతారాముల కళ్యాణోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.. సీతారాములకు చదివింపుల అనంతరం కళ్యాణోత్సవానికి హాజరైన భక్తులకు తీర్థ,ప్రసాదాలు అందజేశారు.. సీతారాముల కళ్యాణ ఉత్సవంలో మాజీ టౌన్ బ్యాంక్ చైర్మన్ నాదెళ్ల విద్యాసాగర్,వైఎస్ఆర్ టి ఎఫ్ జిల్లా అధ్యక్షుడు డి మోహన్ రెడ్డి,మాజీ రైల్వే ఉద్యోగి రమణ, శ్రీనివాసులు, అమ్ములు, బాబు, సతీష్ ,నారాయణ, కురువంక కుమార్, మోహన ,చుక్కమ్మ ,కుమార్ ,ఇమ్రాన్ ,సునీల్ లతోపాటు స్థానిక పంచాయతీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా సిపిఎం లోని రామాలయంలో జరిగిన శ్రీరామ నవమి వేడుకల్లో సర్పంచ్ ఆనంద పార్థసారథి, ఎంపీపీ రెడ్డమ్మ వెలుగు చంద్ర, గ్రామస్తులు పాల్గొన్నారు. అదేవిధంగా పలు ప్రాంతాల్లో భక్తులు పానకం, మజ్జిగ, పెసర పప్పు పంచిపెట్టారు.





# కరావులపల్లి తండా వద్ద ఈశ్వరుని విగ్రహ ప్రతిష్టలో పాల్గొన్న ఎమ్మెల్యే..

గోరంట్ల మార్చి 30 మనం న్యూస్ శ్రీరామనవమి వేడుకలను పురస్కరించుకొని గోరంట్ల మండలం కరావులపల్లి తండా వద్ద గోరంట్ల పుట్టపర్తి ప్రధాన రహదారిలో ఉన్న శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయం కరావులపల్లి తండాకు చెందిన వ్యక్తి హైదరాబాదులో నివాసం ఉంటూ తన సొంత గ్రామాన్ని మరువకుండా తన సొంత గ్రామానికి తన పేరు గుర్తుండేలాపారిశ్రామిక వేత్త అయిన సునీత శంకర్ లాల్ నాయక్ వారి కుటుంబ సభ్యుల నేతృత్వంలో కరావులపల్లి తండా గ్రామ పెద్దలు ఆధ్వర్యంలోప్రతి సంవత్సరం ఘనంగా వేడుకలు నిర్వహిస్తారు. శంకర్ లాల్ నాయక్ ఈ సంవత్సరం ఇంకొక అడుగు ముందుకేసి 60 లక్షల వ్యయం వెచ్చించి 36 అడుగుల ఈశ్వరుని విగ్రహం రూపకల్పన చేశారు. శ్రీరామనవమి వేడుకలలో ఈశ్వరుని విగ్రహం ప్రతిష్ట కార్యక్రమం మూడురోజులు ప్రత్యేక పూజలు నిర్వహించి ఘనంగా ఈశ్వరుని విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం నిర్వహించారు. ఈ విగ్రహ ప్రతిష్ట



కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీ సత్య సాయి జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షులు పెనుగొండ అసెంబ్లీ నియోజకవర్గం ఎమ్మెల్యే మాల గుండ్ల శంకర్ నారాయణహాజరయ్యారు. ఎమ్మెల్యే శంకర్నారాయణ కు పారిశ్రామిక వేత్త సునీత శంకర్ లాల్ నాయక్, జడ్పిటిసి పాలే జయరాం నాయక్ స్థానిక సర్పంచ్లు రమా రంగానాయక్, వాసు నాయక్, ముసలరెడ్డి, ఎంపీటీసీ నాగేనాయక్ ఘనంగా స్వాగతం పలికారు. ఈశ్వరుని విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో ప్రతిష్ట కార్యక్రమంలో ఎమ్మెల్యే శంకర్ నారాయణ ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదనంతరం కరాలపల్లి తండా పెద్ద ఎత్తున జ్యోతులు కళాశాలతో ఊరేగింపుగా ఈశ్వరుని విగ్రహ వద్దకు చేరుకొని ప్రదర్శనలు నిర్వహించి పూజా కార్యక్రమాలు కొనసాగించారు. తదనంతరం ఎడ్ల బండ్ల పోటీలునిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ లక్ష్మీనరసప్ప పట్టణ కన్వీనర్ ధనుంజయ రెడ్డి గోరంట్ల మేజర్ పంచాయతీ సర్పంచ్ నాగేనాయక్ అగ్రి అడ్వైజర్ కమిటీ చైర్మన్ పోతుల రామకృష్ణారెడ్డి సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ పాటూరు శంకర్ రెడ్డి సుబ్బారెడ్డి కరావులపల్లి తండా ప్రజలు వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కుప్పలు తెప్పలుగా పుట్టుకొస్తున్న దొంగ పట్టాలు

పామిడి మార్చి30 మనం న్యూస్ స్థానిక మండల పరిధిలోని వెంగమ నాయుడు కాలనీ.చైతన్య కాలనీ.వీ కె ఆదినారాయణ రెడ్డి కాలనీ లలో.కొంతమంది చోటా మోటా నాయకులు దొంగ పట్టాలు పుట్టించి.అమాయకులైన మధ్య తరగతి ప్రజలను టార్గెట్ చేసి వారితో 10.15 వెలకొక పట్టాలు అమ్ముతున్నారు . అంతేకాక వాళ్ళకి అమ్మినతరువత్ అదే పట్టా ఇంకొకరికి కూడా అమ్మేస్తున్నారు.ఆతరువాత అసలు పట్టా దారుడు వస్తే దొంగ పట్టాలు అగ్రిమెంట్లు చూపించి వారిపైనే గొడవకు దిగుతూ తలలు పగలగొట్టుకుని పోలీసుల దగ్గరికి వెళితే వాళ్ళు ఇది సివిల్ కేసులు మీరు మి పట్టాలు తీసుకొని తహశీల్దార్ కార్యాలయం కి వెళ్లి అసలు యజమాని ఎవ్వరి దో తేల్చి చెప్పండి అని అర్జి ఇవ్వండి.వారే చెబుతారు అని చేయి దాటేస్తున్నరు . అధికారుల ముందరే అసలు పట్టా.దొంగ పట్టాలు రెండు చూపించినా వారు ఇది ఎవ్వరిదొ రెండు రోజుల తరువాత రండి తేల్చి చెబుతాము అని కాలం వెళ్లబుచ్చి అక్కడ ఏవ్వరి ఆక్రమణలో ఉంటుందో వారికే. పాత ఓనర్ ఎవరైతే ఉన్నారో వారికి కాక ?ఆ స్థలంలో దౌర్జన్యంగా కొద్దిరోజుల నుండి ఎవ్వారి ఆక్రమణలో ఉంటే అది దొంగ పట్టాఅయిన వారిదే అని చెబుతారు.ఇంతేకాక అదొంగ పట్టదారుడిపై ఎలాంటి చర్య కానీ తీసుకోకపోవడం ఆలాగే దొంగ పట్టాలు ఎక్కడనుండి వస్తున్నాయ్ అని కాని .ఎవ్వరూ తయారు చేసి అమ్ముతున్నారని కానీ .దొంగ సంతకాలు. ముద్రణలు ఎక్కడనుండి వస్తున్నాయని ఇప్పటివరకు ఏ అధికారి అరా తీసిన పాపానపోలేదు. ఎందుకంటే.మాకెందుకులే అని మాదేమైన పోతోందా ప్రభుత్వం స్థలం లేక ఎవ్వరికీ ఒక నిరుపేదకుటుంబాలకు ఇచ్చినస్తలాలు అని అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు.

## నేడు బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు, నళిన్ కుమార్ కటిల్ పర్యటన



బళ్ళారి,మార్చి 30, మనం ప్రతినిధి బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు నలిన్ కుమార్ కటిల్ ఈనెల 31వ తేదీ శుక్రవారం బళ్లారి నగరానికి ఇచ్చేస్తున్నారు. మంగళూరు నుండి ప్రత్యేక ఫ్లైట్ లో బళ్ళారి కి ఉదయం 9:45 కు చేరుకుంటారు. పాత ఎయిర్పోర్టులో పార్టీ నాయక ులు కార్యకర్తలు ఆయనకు స్వాగతం పలుకుతారు. అనంతరం సంఘనకల్లు రోడ్డు వద్ద గల వాజ్పేయి లేఔట్ లో ఉన్న బిజెపి జిల్లా కార్యాలయంలో, కంప్లీ, సిరిగుప్ప, బళ్లారి గ్రామీణ, బళ్లారి సిటీ, సండూరు, పార్టీ కార్యకర్తలు నాయకులతోచర్చలు జరుపుతారు.సాయంత్రం తరలి వెళ్తారు. విధాన సభ ఎన్నికల పర్యటనలో భాగంగా తమ రాష్ట్ర అధ్యక్షుడు నవీన్ కుమార్ కటిల్ బళ్లారికి విచ్చేస్తున్నట్లు, బిజెపి బళ్లారి మీడియా సహసంచాలకుడు, రాజీవ్ తొగరిఒక ప్రకటనలో వివరించారు.

## బుక్కరాయసముద్రం చెరువులో మూడు మృతదేహాలు లభ్యం..



బుక్కరాయసముద్రం( మనం న్యూస్) మార్చి 30 అనంతపురం నగరానికి చెందిన వ్యక్తులు గా గుర్తింపు మృతులు ఒకే కుటుంబానికి చెందిన వ్యక్తులు గా పోలీసులు నిర్ధారణ చేశారు. ఈ నెల 28న భార్యతో గొడవపడి మహమ్మద్ రఫీ( 35),కుమారులు ఇమ్రాన్(9),సోహైల్ ( 6) ఇద్దరు కుమారులతో కలసి బయటకు వెయిపోయిన మహమ్మద్ రఫీ. ఈ రోజు బుక్కరాయ సముద్రం చెరువులో మృతదేహాలు లభ్యం. అనంతపు రం త్రీ టౌన్ పోలీసులు మిస్సింగ్ గా కేసు నమోదు. మహమ్మద్ రఫీ బేల్దారి పనిచేసుకంటూ జీవనం సాగిస్తున్నాడని పోలీసులు వెల్లడించారు ఈ హృదయ విదారక ఘటనను చూసి. గ్రామంలోని ప్రజలు అయ్యో ఎంత పని అయింది అని బాధాతప్త హృదయాలతో అక్కడ నుండి వెళ్లిపోయారు. పోలీసులు అయితే చిన్నపిల్లల శవాలను చూసి కన్నీటి పర్యంతమయ్యారు.

## విధ్యార్థి మృతికి కారకులైన వారిపై చర్యలు తీసుకోవాలి

చిలమత్తూరు మార్చి 30 మనం న్యూస్ మండల పరిధిలోని ఉన్న టేకులోడు గురుకుల పాఠశాలలో 8 వ తరగతి చదువుతున్న విధ్యార్థిని మహిత (14) అనారోగ్యంతో బాదపడుతూ అనంతపురం ఆసుపత్రి లో బుధవారం రాత్రి మృతి చెందింది. విధ్యార్థిని మృతికి కారణాలపై విధ్యార్థి సంఘం నాయకులు పాఠశాల విధ్యార్థులతో విచారించామన్నారు. అయితే అనారోగ్యం ,ముఖ్యంగా గొంతు నొప్పి అస్వస్థతతో బాదపడుతున్న విధ్యార్థిని ఏ ఎన్ ఎం కి చెప్పుకోగ నాటకాలు అడుతున్నావని మందలించిందన్నారు.ఒక సంవ్సరంపాటు అనారోగ్యంతో ఇబ్బంది పడుతూ కనీసం శ్వాస తీసుకోవడానికి బాదపడుతున్న విధ్యార్థిని తో డ్రిల్ మాస్టర్ గ్రౌండ్ లో 6 రౌండ్లు కొట్టించిందని తోటి విద్యార్థులు తెలిపారని అన్నారు. విధ్యార్థిని చావుకి కారణం అయిన ఏఎన్ ఎం,పీ ఈటి,క్లాస్ ఇంచార్జ్ లను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ గురుకుల పాఠశాల ముందు ఆందోళన చేపట్టారు.పాఠశాలలో ఇలాంటి నిర్లక్ష్య పరిస్థితులు ఉన్న కనీసం పర్యవేక్షణ లోపంతో వ్యవహరించిన ప్రిన్సిపాల్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విశయం




తెలుసుకున్న మండల వైద్యాదికారి రామక్రిష్ణ పాఠశాలలో విధ్యార్థులకి వైధ్యపరి క్షలు నిర్వహించి మెడిసిన్ అందజేశారు. విధ్యార్థినలలో అదిక బాగం జలబు,తగ్గు,గొంతు నొప్పితో బాదపడుతున్నారని అన్నారు. ఆందోళన చేసిన వారిలో కార్యక్రమం లో ,ఏ ఐ ఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షులుచంద్రశేఖర్ రెడ్డి ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బాబావలి ఏపి ఎస్ ఎఫ్ నాగభూషన్, ఎంఎస్ ఎఫ్ రవికుమార్,ఏ ఐ ఎస్ ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులునరసింహమూర్తి ఎస్సీ ఎస్టీ విజలెన్స్ అండ్ మానటరింగ్ సభ్యుడు శంకరయ్య,ఏహెచ్ వో పౌండేషన్ కో పౌండర్ ఎన్ జీవో బాలక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అగ్నికి ఆహుతైన మొక్క జొన్న పంట



విడపనకల్లు మార్చి 30 మనం న్యూస్: హంద్రీనీవా కింద 3 ఎకరాలలోని మొక్కజొన్న పంట అగ్నికి ఆహుతైంది. వివారాలు ఇలా ఉన్నాయి. విడపనకల్లు మండలం పరిధిలోని వెల్ప మడుగు గ్రామంలోని హెచ్ఎల్సీ కెనాల్ అనుకున్న తన పొలంలో మూడెకరాల మొక్కజొన్న పంట సాగు చేస్తున్నాడు. గుర్తు తెలియని వ్యక్తులు కాలువ గట్టుకు నిప్పు పెట్టడంతో పక్కలో ఉన్న మొక్కజొన్న పంటకు వ్యాపించి కోత సమయంలో పూర్తి దగ్ధమైంది.దీంతో రైతుకు మూడు లక్షల నష్టం వాటిల్లిందని రైతు ఆవేదన వ్యక్తం చేశాడు. పంట కాలిపోవడం చూసి అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇచ్చామన్నారు. అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలను అర్పినా జరగాలిసిన నష్టం జరిగిపోయిందని వాపోయాడు. రైతు వ్యవసాయం మీద ఆధారపడి బ్రతుకుతున్నాను పంట కాలిపోవడం తో దిక్కు తోచని పరిస్థితి ఉన్నానన్నారు. సంబంధిత అధికారులు పరిశీలించి తనను ఆర్థికంగా ప్రభుత్వం అదుకోవాలన్నారు.

## గోరంట్లలో శ్రీరామనవమి వేడుకలు..

గోరంట్ల మార్చి 30 మనం న్యూస్ శ్రీరామ నవమి పండుగ పురస్కరించుకొని గోరంట్ల పట్టణంలోని ఒకటవ వార్డు ఎండాల బండ వద్దనున్న బక్షం వెంకటరామప్ప కుమారుడు బక్షం మల్లికార్జున ప్రతి సంవత్సరం క్రమం తప్పకుండా గోరంట్ల పెద్ద చెరువు మరవ వద్దనున్న శ్రీ మరవ ఆంజనేయస్వామి ఆలయం వద్ద కు తీర్థ ప్రసాదాలు (పానాకాలు) ఎద్దుల బండి ల ద్వారా తీసుకువెళ్లి ఆలయానికి వచ్చు భక్తులకు అక్కడికి వచ్చిన ప్రజలకు తీర్థ ప్రసాదాలు (పానాకాలు) అందజేస్తారు. ఈ తరుణంలో గోరంట్ల మండలంలో పలు కార్యక్రమాల్లో పాల్గొన్న శ్రీ సత్య సాయి జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షులు పెనుగొండ అసెంబ్లీ నియోజకవర్గ ఎమ్మెల్యే మాలకొండ శంకర్ నారాయణ గోరంట్ల పట్టణవాసుల కోరిక మేరకు తీర్థ ప్రసాదాలు తీసుకు వెళుతున్న ఎడ్ల బండ్లను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ పాటూరి శంకర్ రెడ్డి, సుబ్బారెడ్డి, జిల్లా కో ఆప్షన్ మెంబర్ డాక్టర్ భాష, టౌన్ కన్వీనర్ ధనుంజయ రెడ్డి , మాజీ పట్టణ కన్వీనర్ మేదర శంకర, వార్డు మెంబర్లు హిధాయ తుల్లా,చిట్టా తులసి కుమార్, గుమ్మయ్య గారి పల్లి రఘునాథ్ రెడ్డి, గిరి,సిరగం వాండ్లపల్లి నరసన్న గారి వెంకట శివ తదితర వైసిపి నాయకులు పాల్గొన్నారు.



## వైభవంగా రాములోరి కళ్యాణోత్సవం



ఉరవకొండ, మార్చి 30, మనం న్యూస్: శ్రీరామనవమి సందర్భంగా మండల వ్యాప్తంగా వేడుకలు వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా నిర్వహించిన రాములోరి కళ్యాణోత్సవాలు వైభవంగా సాగాయి. ఉరవకొండ పట్టణంతో పాటు లత్తవరం, బూదగవి, పెద్దకౌకుంట్ల గ్రామాలతో పాటు మరికొన్ని గ్రామాలలో శ్రీరామనవమి ని ప్రజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. స్వామివారి ఆలయాలను విద్యుత్ దీపాలతో వివిధ రకాల పుష్పాలతో అందంగా అలంకరించారు. భక్తుల తాకిడితో ఆలయాలు కిటకిటలాడాయి.

## వేమారెడ్డి పల్లెలో ఘనంగా శ్రీరామనవమి వేడుకలు

ఓబుల దేవర చెరువు మార్చి30 మనం న్యూస్: శ్రీరామనవమి వేడుకలు భక్తిశ్రద్ధలతో ప్రజలు ఘనంగా నిర్వహించుకున్నారు. మండల పరిధిలోని వేమారెడ్డి పల్లి. చౌడేపల్లి. బాబాసాహెపల్లి . నంది వారి పల్లి.తదితర గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు . శ్రీరామనవమి వేడుకలు అంటే గుర్తుండి పోయేలా మండలంలోని వేమారెడ్డి పల్లి గ్రామంలో ప్రతి ఏడు ఘనంగా నిర్వహిస్తారు. వివరాల్లోకెళ్తే మండల పరిధిలోని వేమారెడ్డి పల్లి గ్రామంలో గ్రామస్తులంతా ఏకమై మూడు రోజులపాటు శ్రీరామ నవమి వేడుకలు అంగ రంగ వైభవంగా నిర్వహిస్తారు. మూడు రోజుల పాటు ఆరు బ్యాచులుగా విడిపోయి రాత్రింబ వళ్లు గ్రామస్తులు భజన కార్యక్రమాలు నిర్వహిస్తారు. మూడు రోజుల అనంతరం శ్రీరాముని వేడుకగా ఊరేగింపు నిర్వహించి అనంతరం వచ్చిన భక్తాదులకు అన్నదాన కార్యక్రమం గ్రామస్తుల ఆధ్వర్యంలో నిర్వహిస్తారు. శ్రీరామనవమి వేడుకలు అంటే వేమారెడ్డి పల్లె లో చూడాలి అనేలా ఆ గ్రామస్తులంతా ఒక్కటే ఘనంగా నిర్వహిస్తారు. గురువారం అఖండ రామ భజన కార్యక్రమాన్ని ఆయా గ్రామాల్లో ఘనంగా నిర్వహించి పూజా కార్యక్రమాలు నిర్వహించి పెద్ద ఎత్తున ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీరామ నవమి సందర్భంగా ప్రత్యేక పూజలు



హిందూపురం మార్చి 30 మనం న్యూస్ హిందూపురం నియోజక వర్గం చౌళూరు గ్రామం శ్రీరామ నవమి పండుగ సందర్భంగా శ్రీ ఆంజనేయస్వామి దేవాలయం మరియు గ్రామ దేవత మారమ్మ గుడిలో ప్రత్యేక పూజా కార్యక్రమం లో ముఖ్య అతిధిగా వైయస్ఆర్ సీపీ పార్టీ నాయకురాలు చౌళూరు మధుమతి రెడ్డి పాల్గొని తులసి మొక్కని నాటరు. . పురం ప్రజలు శ్రీరాముని ఆశీస్సులతో ఎలవేళ సుఖసంతోషాలతో ఉండాలని కోరారు.. కార్యక్రమములో గ్రామ సర్పంచు నంజప్ప,లోకేష్ రెడ్డి, అనిల్ రెడ్డి రాజేష్,వాసు, ఆలయ దర్మకర్త హెచ్ఎల్ మధు సుధన్ స్వామి , సుబ్రహ్మణ్యం , పవన్,, సురేష్, ఉపేంద్ర, మంజు, గోవింద, సునీల్, లక్ష్మి, జి.బాలు, నరేష్, నందీష్ గ్రామప్రజలు పాల్గొన్నారు

## చెన్నేకొత్తపల్లి నందు ఘనంగా శ్రీరామనవమి వేడుకలు



చెన్నేకొత్తపల్లి మార్చి 30 మనం న్యూస్: తెలుగు రాష్ట్రాలలో ఎంతో వైభవంగా జరిగే శ్రీరామనవమి పండుగను పురస్కరించుకుని చెన్నేకొత్తపల్లి మండలము, మండల కేంద్రములలో ఘనంగా నిర్వహించారు. శ్రీరామనవమి విశిష్టతను పురోహితులు వివరిస్తూ 14 సంవత్సరాలు అరణ్యవాసము రావణ సంహారము తరువాత అయోధ్యలో పట్టాభిషిక్తుడైనాడు. శ్రీరాముడు వసంతా రుతువులో చైత్ర శుద్ధ నవమి గురువారం నాడు పునర్వసు నక్షత్రపు కర్కాటక లగ్నంలో సరిగా అభిజిత్ ముహూర్తములో అంటే మధ్యాహ్నం 12 గంటల వేళలో త్రేతా యుగంలో జన్మించారు. ఆ మహనీయుని జన్మదినమును శ్రీరామనవమి గా ప్రజలు పండుగ జరుపుకుంటారని వివరించారు. సీతారాముల విగ్రహాలకు ప్రత్యేక పుష్ప అలంకరణ పురోహితులు, భాజా భజంత్రీలు నడుమ కళ్యాణము నిర్వహించారు. చెన్నేకొత్తపల్లి మండల కేంద్రంలో ఉన్న ఏటిగడ్డ ఆంజనేయస్వామి ఉత్సవమూర్తులను పురవీధుల గుండా అత్యధిక భక్తుల నడుమ ఊరేగించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

మనం



## స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారి ఆలయంలో

# వైభవంగా సీతారాముల కళ్యాణం



కాణిపాకం, మార్చి 30, మనం న్యూస్: శ్రీ స్వామి వారి అనుబంధ దేవాలయమైన శ్రీ వీరాంజనేయ స్వామి వారి ఆలయము నందు ఈరోజు శ్రీరామనవమి సందర్భంగా శ్రీ సీతారామ లక్ష్మణ హనుమంత స్వామి వారికి ఉదయం వైభవంగా అభిషేకము మరియు స్నపన తిరుమంజనం సేవ నిర్వహించడం జరిగింది, తరువాత సీతారాముల వారికి స్థానిక శాసనసభ్యులు ఎం. ఎస్ బాబు గారు, మరియు దేవస్థానం చైర్మన్ మోహన్ రెడ్డి గారు, స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించడం జరిగింది, 11:00 గంటల పైగా 12:30 గంటల లోగా అభిజిత్ లగ్నమందు శ్రీ సీత రాముల స్వామి వారికి దివ్య కళ్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించడం జరిగింది, ఈ కళ్యాణ మహోత్సవం నందు భక్తులు, పాల్గొని కళ్యాణాన్ని తిలకించారు, ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈవో విద్యాసాగర్ రెడ్డి, సూపర్డెంట్ కోదండపాణి, సీ.ఐ శ్రీనివాసులు రెడ్డి, స్థానిక నాయకులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.







## ముస్లిం సోదరుల చే పానకం పెసర బ్యాళ్లు పంపిణీ

### హర్షం వ్యక్తం చేస్తున్న హిందూ సోదరులు



హిందూపురం మార్చి 30 మనం న్యూస్ : భారతీయ సాంప్రదాయ సంస్కృతి ఐక్యత చాటి చెప్పే విధంగా హిందువులు పవిత్రంగా భావించే శ్రీరామనవమి పండగ సందర్భంగా హిందూపూర్ మున్సిపల్ పరిధిలోని సడ్లపల్లి గ్రామంలో 18వ వార్డు టిడిపి కౌన్సిలర్ సతీష్ కుమార్ ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమంలో వినుత్న రీతిలో ముస్లిం సోదరులచే పానకం పెసర బ్యాళ్లు పంపిణీ చేశారు , ముస్లిం సోదరులు ఎంతో భక్తిశ్రద్ధలతో రంజాన్ మాసంలో ఉపవాస దీక్షల భూ నీ దైవ ప్రార్థన చేస్తుంటారు అదే మాసంలోనే హిందువులు పవిత్రంగా జరుపుకునే శ్రీరామనవమి పండగను కూడా వారు ఎంతో ఆప్యాయంగా స్వాగతిస్తూ సతీష్ కుమార్ ఆధ్వర్యంలో చేపట్టిన పానకం పెసర పప్పు పంపిణీ కార్యక్రమంలో ముస్లిం సోదరులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని హిందూ ముస్లిమ్స్ బాయ్ బాయ్ అనే దానికి నిదర్శనంగా నిలిచారు కులాలు వేరైనా మతాలు వేరైనా మనుషులంతా ఒక్కటేనని అందరికీ దేవుడు కూడా ఒక్కటేనని తెలుసుకొని ఈ కార్యక్రమంలో పాల్గొనడం హర్షించదగ్గ విషయమని హిందూ సోదరులు పేర్కొంటున్నారు ఈ కార్యక్రమంలో నాగరాజ్ అయజ్ ఖాన్, గౌస్ పేరా నయాజ్ షమీల్ సుభాన్ దాదా పీరా బాబాజాన్ షఫీ ఉల్లా రవి అనిల్ తదితరులు పాల్గొన్నారు

## రాప్తాడు నియోజకవర్గంలోకి ప్రవేశించిన యువగళం యాత్ర

### నారా లోకేష్ కు ఘన స్వాగతం పలికిన పరిటాల సునీత, శ్రీరామ్‌లు



చెన్నేకొత్తపల్లి మార్చి 30 మనం న్యూస్: కుప్పం నుండి ఇచ్ఛాపురం వరకు సాగుతున్న యువగళం పాదయాత్ర సత్య సాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం నుండి రాప్తాడు నియోజకవర్గంలోని చెన్నేకొత్తపల్లి మండల కేంద్రానికి సమీపాన బుధవారం యువగళం పాదయాత్ర చేరుకుంది. మాజీ మంత్రి పరిటాల సునీత ,పరిటాల శ్రీరామ్ యువ నాయకుడు నారా లోకేష్ కు గజమాలతో సత్కరించారు. టిడిపి శ్రేణులు బాణసంచా పేలుళ్లతో స్వాగతం పలికారు. రాప్తాడు నియోజకవర్గం లోకి శ్రీరామనవమి పండుగ సందర్భంగా యువగళం పాదయాత్ర ప్రవేశించడం శుభ పరిణామమని టిడిపి నాయకులు, కార్యకర్తలు సంతోషం వ్యక్తం చేశారు . కోన క్రాస్ వద్ద ఏర్పాటుచేసిన క్యాంపు కార్యాలయంలో నారా లోకేష్ రావడం జరిగింది.

## మండలం అంతటా వైభవోపేతంగా

# శ్రీరామనవమి వేడుకలు

శాంతిపురం, మార్చి 30, మనం న్యూస్: మండల పరిధిలో పలు దేవాలయాలలో శ్రీరామనవమి వేడుకలను అత్యంత వైభోవేతంగా జరుపుకున్నారు. మండల పరిధిలోని రాళ్ళబుదుగురు గ్రామంలో పురాతన శ్రీ కోదండరామ స్వామి దేవాలయంలో శ్రీరామనవమి పండుగను పురస్కరించుకొని సీతారాముల కళ్యాణోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. శెట్టిపల్లి లోని రామాలయంలో శ్రీరామనవమి పండుగను పురస్కరించుకొని సీతారాముల కళ్యాణోత్సవం సందర్భంగా ఆ గ్రామంలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. మండలంలోని పలు కోదండరాముల దేవాలయాలలో సీతా రాములవారికి అత్యంత ప్రీతిపాత్రమైన ప్రసాదం వడపప్పు,





పానకం, భక్తులకు పంచిపెట్టారు. పలు దేవాలయాలలో అన్నదానం నిర్వహించారు. మండల పరిధిలో శ్రీరామనవమి వేడుకలను ప్రజలు అత్యంత వైభోవేతంగా జరుపుకున్నారు. సాయంత్రం శ్రీ కోదండ రామస్వాముల ఉత్సవమూర్తులను గ్రామ పురవీధులలో ఊరేగింపు చేశారు.తుమ్మిశి ,నంజంపేట, బెండన కుప్పం,కోదండ రామస్వాముల దేవాలయాలలో, చిన్నారిదొడ్డి దగ్గర గల అంపయ్య తోపు అభయాంజనేయ స్వామి వారి దేవాలయాలలో ఉదయం సీతారామ స్వాముల వారి విగ్రహాలను ప్రత్యేకంగా అలంకరించి విశేష పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమాలలో అశేష భక్తజనం పాల్గొని స్వామివారి కృపకు పాత్రులైనారు.

## ముంబాయి మహద్ చెరువు పోరాటం

### ఇంకా కొనసాగుతున్న పోరాటం పుస్తక ఆవిష్కరణ

### రచయిత్రి డాక్టర్ నిర్మల యార్లగడ్డ



తిరుపతి, మార్చి 30, మనం న్యూస్ : ఇంకా కొనసాగుతున్న పోరాటం మహద్ పుస్తక ఆవిష్కరణ 1927 వ సంవత్సరం లో ముంబై నగరం మహద్ చెరువు నందు, దళితులు త్రాగు నీరు తీసుకోకుండా నిషేధించడం జరిగింది. డాక్టర్:బి.ఆర్. అంబేద్కర్ తన చదువు పూర్తి అయిన తర్వాత మొట్ట మొదటిసారి చేపట్టిన ఉద్యమం మంచినీటి పోరాటం మహద్ చెరువు పోరాటం, ఈ యొక్క పోరాట చరిత్రను ప్రముఖ కవి, రచయిత, పౌర హక్కుల ఉద్యమ నేత బొజ్జాకారకం గారు 2011వ సంవత్సరములో ఆంగ్లంలో రాయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రముఖ కవి రచయిత గొడుగు చింత గోవిందయ్య రిపబ్లిక్ అండ్ పాట ఇండియా దక్షిణ భారత అధ్యక్షులు పి అంజయ్య బీసీ ఉద్యమ నాయకులు పెట్టేసాడు మీకు రుద్ర సాదాశివ బిసి ఉద్యమ నేతలు బిసి ఉద్యమ నేత రుద్రకోటి సదాశివము దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి చిన్నం కాలయ్య సామాజిక ఉద్యమ నేత సంగీతం విశ్వనాథం ఆర్ పి ఐ జిల్లా అధ్యక్షులు ఏ సుబ్రహ్మణ్యం బొజ్జా తారకము కాలనీ అధ్యక్షులు మేకల బాబు పాల్గొన్నారు.

## మంత్రిని విమర్శించే అర్హత నీకు లేదు

### ప్రెస్ మీట్ లో కన్వీనర్ బసవరాజు.ఎంపిపి కంభం చంద్రశేఖర్ రెడ్డి



బ్రహ్మసముద్రం మార్చి 30 మనం న్యూస్: బ్రహ్మసముద్రం మండల కేంద్రము లో నీ.సొసైటీ కార్యాలయం నందు కన్వీనర్ బసవరాజు. ఎంపిపి కంభం చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది ఈసందర్భంగా వారు. మాట్లాడుతూ అనంతపురం జిల్లా శెట్టూర్ మండలం లక్ష్మంపల్లి గ్రాము నందు అర్ధరాత్రి బడుగు బలహీనవర్గాల ఇళ్లలోకి ప్రవేశించి మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించి. దళిత సోదరుడు విరుపా క్షి పై దాడికిపల్పడిన టి డి పి.మాజీఎమ్మెల్యే కుమారులు ఉన్నమ్మరుతి చౌదరి ఉన్నం ఉదయభాస్కర్ చౌదరి.ల దాడిని కండి స్తూ వారిపై కటినమైన చర్యలు గుకొనలనిదిమండ్ చేస్తూ ప్రెస్ నిర్వహించారు. ఇంకోసారి దళిత సోదరులపై దాడికి పాల్పడితే సహించేది లేదని హితవు పలికారు. ఈ కార్య క్రమంలో ఎంపిపి కంభం చంద్రశేఖర్ రెడ్డి. జడ్పి టి సి ప్రభావ త మ్మ.కన్వీనర్ బసవరాజు. సింగిల్ విండో అధ్యక్షులు రామాంజనేయులు. వీర శైవ లింగాయత్ డైరెక్టర్ ప్రసాద్ రెడ్డి ఎంపిటిసి బుసప్ప.చంద్రశేఖరరెడ్డి శ రణప్ప .ప్రసాద్.తదితరులు.పాల్గొన్నారు.

## శ్రీరామనవమి ఉత్సవాలను ప్రారంభించిన

### ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి



రాప్తాడు మనం న్యూస్ మార్చి 30: రాప్తాడు పండమేటి వెంకటరమణ స్వామి ఆలయం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీరామనవమి ఉత్సవాలను ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి గురువారం ప్రారంభించారు. ముందుగా స్వామివారికి ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం రాతిదూలం లాగు సీనియర్ ఎద్దుల పోటీలను ఎమ్మెల్యే ప్రారంభించారు. పోటీల్లో మొదటి బహుమతిగా 60,000 ఎమ్మెల్యే , రెండవ బహుమతిగా 50,000 తోపుదుర్తి రాజశేఖర్ రెడ్డి మూడవ బహుమతిగా 40 వేలు ఎంపీపీ చిట్టి రెడ్డి జయలక్ష్మి సత్యనారాయణ రెడ్డి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్లు, ఎంపీపీలు, జడ్పీటీసీలు, వైస్ ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచులు, చైర్మన్లు, డైరెక్టర్లు, స్టోర్ డీలర్లు, మండల నాయకులు, మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కల్యాణం కమనీయం

### ఘనంగా శ్రీ లక్ష్మీ రంగనాథుని కళ్యాణ మహోత్సవం

బ్రహ్మసముద్రం మార్చి. 30(మనం న్యూస్): బ్రహ్మసముద్రం మండల పరిధిలోని వేపులపర్తి గ్రామము నందు శ్రీ లక్ష్మీ రంగనాథ స్వామి దేవాలయం నందు శ్రీ లక్ష్మీ రంగనాథుని కళ్యాణ ఘనంగా నిర్వహించ బడింది.రంగనాథుని పల్లకిలో ఊరేగిస్తూ గ్రామ మునందు మేళతాళాలతో స్వామివారిని కళ్యాణ మంటపం దగ్గరకు తీసుకొని వచ్చి గ్రామ పెద్ద లు ఆలయ కమిటీ వారు.బక్తాదు లనడుమ స్వామివారి కల్యాణం నిర్వహించ బడింది.అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అంద చేశారు..భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్య క్రమంలో గుమ్మ గట్ట గ్రామమునకు చెందిన.కృష్ణమీ నా.శ్రీమతిద్రాక్షాయని.మరియు గొన భావి గ్రామానికి చెందిన ప్రతాప్ రెడ్డి శ్రీమతి సవితలు. కళ్యణోత్సవానికి కుర్చినగా.కన్వీనర్ బసవరాజు. సర్పంచ్ రంగప్పా.ఎంపిటిసి భుసప్ప.మంజునాథ్.ఆలయ కమిటీ చైర్మన్ ఈశ్వరప్ప.కమిటీ సభ్యులు భక్తాదులు పాల్గొన్నారు.



# కుంచిటివక్కలిగల అభివృద్ధికి టిడిపి కట్టుబడిఉంది

మడకశిర, మార్చి 30,మనం న్యూస్: కుంచిటివక్కలిగల అన్నివిధాలుగా అభివృద్ధి చేసేందుకు తెలుగుదేశం పార్టీ కట్టుబడివుందని మాజీ మంత్రి, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు తేల్చి చెప్పారు. ఆయన చేపట్టిన యువగళం పాదయాత్ర గురువారం పెనుకొండ నియోజకవర్గంలో చే పట్టారు.ఈ సందర్భంగా రాష్ట్ర బిసి సాధికారత వక్కలిగా కన్వీనర్ వీఎం పాండురంగప్ప,మడకశిర మాజీ ఎమ్మెల్యే,టిడిపి ఇంచార్జీ మద్దనకుంట ఈరన్న తదితల సమక్షంలో గుట్టురు సమీపంలో కుంచిటివక్కలిగా నాయకులు,సోదరులతో లోకేష్ బాబు ముఖాముఖి జర్యక్రమాన్ని చేపట్టి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా లోకేష్ బాబు మాట్లాడుతూ వక్కలిగా సముదాయం ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు తమ వంతు బాధ్యతగా కృషి చేస్తామన్నారు.ప్రభుత్వం స్పందించి పరిష్కరించని పక్షంలో టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే వక్కలిగ సమస్యలను పరిష్కరించడంతో పాటు వారు అన్నివిధాలుగా అభివృద్ధికి పాటు పడుతామని భరోసానిచ్చారు.వక్కలిగా కన్వీనర్,మాజీ ఎమ్మెల్యేల ఆధ్వర్యంలో వక్కలిగ నాయకులు,సోదరులు కలసి వక్కలిగలు ఎదుర్కొంటున్న సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో శ్రీ సత్యసాయి జిల్లా టిడిపి కన్వీనర్ పార్థసారథి,హిందూపురం మాజీ ఎంపి నిమ్మలక్రిష్టప్ప,మాజీ ఎంపిపిలు అశ్వర్థరామప్ప,బిఎచ్ రాయుడు,సన్నీరప్ప,మాజీ సర్పంచులు,రైతు సంఘం



ప్రధాన కార్యదర్శి ఉగ్రనరసింహ,అమరాపురం మండల కన్వీన గణేష్, నాయకులు టిడి పల్లి మంజునాథ్ గౌడ్,పుల్లీకుంట జయరామప్ప,బిఎల్ఆర్ బ్రిక్స్ యజమాని వీరాక్యాతరాయ,హలుకూరు మాజీ సర్పంచ్ ప్రకాష్, హనుమంతరాయ,కెఎన్ పల్లి సురేష్,గురునాథ్ గౌడ్,గుండెగౌడ,రఘు హనుమంతేగౌడ్,మంజునాథ్,తదితరులు,మడకశిర నియోజక వర్గంలోని వక్కలిగ నాయకులు,సోదరులు,యువకులు,తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం



డి.హిరేహాల్ మనం న్యూస్: విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌కు ఇల్లు దగ్ధం. ఈ ఘటన మండల పరిధిలోని నాగలాపురం గ్రామం నందు కాదు లూరు గంగధర ఇల్లు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కు పూర్తి గా కాలిపోయింది.భారీ మొత్తం లో నష్టం వాటిళ్లినప్పుడు అక్కడి వారి తెలిపారు.అక్కడి వారు తెలిపిన వివరాల ఇలా ఫ్రిడ్జ్ ఆన్ లో ఉండడం వల్ల అధిక ఓల్టేజ్ కారణంగా ఈ సంఘటన చోటుచేసుకున్నట్టు వారు తెలిపారు. సుమారు ఒకటిన్నర లక్షల రూపాయలు వరకూ నష్టం వాటిల్లిందని వారు తెలిపారు. సంబంధిత అధికారులు పర్యవేక్షణ చేసి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి వారిని ఆదుకోవాలని కోరారు.

## ఘనంగా శ్రీరామనవమి వేడుకలు




అగలి మార్చి30 మనం న్యూస్: శ్రీరామనవమి వేడుకలు భక్తిశ్రద్ధలతో ప్రజలు ఘనంగా నిర్వహించుకున్నారు. మండల పరిధిలోని అగలి . కొడిహల్లి.నరసంబుది మధుది ఆలుడి హెచ్ డి హాల్లి పి బ్యాడగేర్ తదితర గ్రామాల్లో దేవాలయంలో ఘనంగా నిర్వహించారు . శ్రీరామనవమి వేడుకలు అంటే గుర్తుండి పోయేలా మండలంలోని గ్రామంలో ప్రతి ఏడు ఘనంగా నిర్వహిస్తారు. ఆ గ్రామంలో గ్రామస్తులంతా ఒక్కటే ఘనంగా నిర్వహిస్తారు. గురువారం అఖండ రామ భజన చేసి పానకం, పేత్రుబెలు భక్తులకు పంచడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

### ఇరు కుటుంబాల వివాదమే గాని

## పార్టీలకు వర్గాలకు సంబంధం లేదు

### రాష్ట్ర కార్యదర్శి పి. యన్.నాగరాజ్




వి కోట, మార్చి 30, మనం న్యూస్: వి .కోటలో రెండు రోజుల క్రితం ఇరు కుటుంబాల మధ్య జరిగిన వివాదాన్ని పార్టీలకు వర్గాలకు కులాలకు అంట్టకట్టడం సమంజసం కాదని వైసీపీ రాష్ట్ర కార్యదర్శి పి ఎన్ నాగరాజు తీవ్రంగా ఖండించారు. కొన్ని పత్రికలు ప్రసారమాధ్యమాల్లో వచ్చిన ఆరోపణలపై ఆయన వివరణ ఇచ్చారు..30 ఏళ్ల క్రితం తమ తండ్రి కొనుగోలు చేసిన ఓ ప్రైవేటు స్థల వివాదమై కోర్టు వారం రోజుల క్రితం తమకు అనుకూలంగా తీర్పునిస్తే అక్రమంగా తీర్పు అనంతరం బోర్డులు పెట్టి ప్రవేశించేందుకు ప్రయత్నించింది ఎవరో ప్రజలందరికీ తెలుసు అన్నారు.కోర్టు తీర్పు మేరకు తమ స్థలాన్ని తాము స్వాధీనం చేసుకునేందుకు వెళితే ఆ స్థలంలోనికి అక్రమంగా ప్రవేశించి ఈ మొత్తం వ్యవహారానికి కారణం సదరు ఇక్బాల్ వర్గీకలేనని ఆయన వివరణ ఇచ్చారు.కేసు కోర్టులో ఉన్న 30 ఏళ్లుగా ఎన్నడూ తాము ఆ వైపు కూడా తొంగి చూడలేదని అధికారంలో ఉన్న తాము అటువైపే వెళ్లలేదని గుర్తు చేశారు.కోర్టు తీర్పు అనంతరం తమ స్థలంలోకి తాము ప్రవేశిస్తే వారు అడ్డుపడి ఈ ఘర్షణకు దారితీసింది తప్ప ఉద్దేశపూర్వకంగా జరిగిన ఘటన కాదని వివరణ ఇచ్చారు.ఇది కేవలం మా ఇరు కుటుంబాల మధ్య జరిగిన వివాదమే కానీ ఇందులో పార్టీలకు కులాలకు మతాలకు వర్గాలకు ఎంత మాత్రం సంబంధం లేదు.ఇతరుల స్థలంలో ప్రవేశించింది కాకుండా వారి తప్పును కప్పించుకునేందుకు దీనిని పార్టీలకు అంటగట్టి ప్రజలను రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తూ ప్రజల్లో సానుభూతి పొందేందుకు అన్నారు

## బీజేపీ పాలనలో అచ్చే దిన్ కాదు.. సామాన్యుడు సచ్చే దిన్

**-మెడిసిన్స్ ధరలు 12 శాతం పెంచడం దారుణం..**

**-సామాన్యుడిని ఇబ్బంది పెట్టడమే కేంద్రం పనా..?**

**-వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్ రావు**



హైదరాబాద్, మార్చి 30 (మనం న్యూస్): మందుల ధరలు పెంపుపై ఆర్థిక, వైద్యారోగ్య మంత్రి హరీష్‌రావు ఫైర్ అయ్యారు. బీజేపీ పాలనలో అచ్చే దిన్ కాదు.. సామాన్యుడు సచ్చే దిన్ అని ఆయన వ్యాఖ్యానించారు. ప్రజల ప్రాణాలు కాపాడే ఔషధాల ధరలు 12 శాతం పెంచాలని కేంద్రం నిర్ణయించడం దారుణమని ఆయన మండిపడ్డారు. ఇది పేద, మధ్య తరగతి ప్రజలకు వైద్యాన్ని దూరం చేసే చర్య. జ్వరం, ఇన్ఫెక్షన్స్, బీపీ, చర్మ వ్యాధులు, ఎనీమియా తదితర చికిత్సల్లో వినియోగించే మందులతో పాటు పెయిన్ కిల్లర్లు, యాంటీ బయోటిక్స్, యాంటీ ఇన్ఫెక్టివ్స్ వంటి 800 పైగా నిత్యావసర మందుల ధరలు పెంచితే, అది పేద, మధ్య తరగతి ప్రజలకి భారం అవుతుందని ఆయన ధ్వజమెత్తారు.సామాన్యుడిని ఇబ్బంది పెట్టడమే బీజేపీ ప్రభుత్వం పనిగా పెట్టుకున్నదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అవకాశం దొరికిన ప్రతిసారీ పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు విపరీతంగా పెంచి ప్రజల నడ్డి విరుస్తున్న కేంద్ర ప్రభుత్వం, చివరకు జబ్బు చేస్తే ప్రాణాలు కాపాడే మందుల ధరలు కూడా పెంచేందుకు సిద్ధమైందని ఆయన దుయ్యబట్టారు. ఇది అత్యంత బాధాకరమని, దుర్మార్గమైన చర్య అని ఆయన విమర్శించారు. ఇదేనా బీజేపీ చెబుతున్న అమృత్ కాల్..?? ఇవి అచ్చే దిన్ కాదు.. సామాన్యుడు సచ్చే దిన్ అంటూ ఆయన వ్యాఖ్యానించారు. దేశంలో బీజేపీ పాలనకు రోజులు దగ్గర పడ్డాయని ఆయన అన్నారు.

## రాష్ట్ర చరిత్రలోనే అత్యధికం..

**15,497 మెగావాట్ల విద్యుత్ డిమాండ్**

**విద్యుత్ శాఖ అధికారుల వెల్లడి**



హైదరాబాద్, మార్చి 30 (మనం న్యూస్): తెలంగాణ రాష్ట్ర చరిత్రలోనే ఇవాళ అత్యధిక విద్యుత్ వినియోగించినట్లు విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు. గురువారం ఉదయం 11.01 నిమిషాలకు 15,497 మెగా వాట్ల విద్యుత్ (అత్యధిక పీక్ డిమాండ్) నమోదు అయ్యిందని వెల్లడించారు. మార్చి నెల ఆరంభం నుంచే 15,000 మెగా వాట్ల విద్యుత్ వినియోగం నమోదు అవుతూ వస్తోందని పేర్కొన్నారు.వేసవికాలంలో ఉష్ణోగ్రతలు అధికం కావడం, వ్యవసాయ రంగానికి విద్యుత్ వినియోగం పెరగడంతో రాష్ట్రంలో రోజురోజుకీ విద్యుత్ డిమాండ్ పెరుగుతోంది. సాగు విస్తీర్ణం పెరగడంతో పాటు రాష్ట్రంలో పారిశ్రామిక అవసరాలకు విద్యుత్ వినియోగం అధికమవుతోంది. మొత్తం విద్యుత్ వినియోగంలో వ్యవసాయ రంగానికే 37 శాతం వాడినట్లు నమోదైంది. మొత్తం విద్యుత్ వినియోగంలో దక్షిణ భారతదేశంలో తమిళనాడు మొదటి స్థానం కాగా, రెండో స్థానంలో తెలంగాణ నిలిచింది. నిన్న 14,422 మెగా వాట్లు కాగా రాష్ట్ర ఆవిర్భావం తర్వాత అత్యధికంగా రికార్డు స్థాయిలో గురువారం 15,497 మెగా వాట్ల విద్యుత్ డిమాండ్ నమోదు కావడం ఇదే తొలిసారి.డిమాండ్ పెరిగినా సరఫరాకు అంతరాయం ఉండదు: సీఎండీ ప్రభాకర్ రావు''ఈ ఏడాది వేసవి కాలంలో 16 వేల మెగా వాట్ల డిమాండ్ వచ్చే అవకాశం ఉంది. ఎంత డిమాండ్ వచ్చిన సరఫరాకు అంతరాయం లేకుండా చర్యలు తీసుకుంటాం. మార్చి నెలలో 15,000 మెగా వాట్ల విద్యుత్ డిమాండ్ నమోదు అవుతోందని ముందే ఊహించాం. అందుకు సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు విద్యుత్ సరఫరాకు ముందుగానే అన్ని ఏర్పాట్లు చేశాం. రాష్ట్ర రైతాంగానికి, రకాల వినియోగదారులకు ఎలాంటి అంతరాయం లేకుండా నిరంతరం నాణ్యమైన విద్యుత్ సరఫరా చేస్తాం'' అని ట్రాన్స్కో, జెన్కో సీఎండీ ప్రభాకర్ రావు తెలిపారు.

## కేసీఆర్‌ను రాష్ట్ర ప్రజలెందుకు భరించాలి? సహించాలి?

**బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్**



హైదరాబాద్, మార్చి 30: తెలంగాణకు ఏమీ ఇవ్వని భాజపా, మోదీ మనకెందుకు అని మంత్రి కేటీఆర్ చేసిన ట్వీట్‌పై భాజపా రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ కౌంటర్ ఇచ్చారు. సీఎం ప్రధాన బాధ్యతల్లో ప్రజలకు చోటివ్వనప్పుడు కేసీఆర్‌ను రాష్ట్ర ప్రజలు ఎందుకు భరించాలి? సహించాలి? అని ప్రశ్నించారు. తన పార్టీ నుంచే తెలంగాణ పేరును తొలగిస్తే.. కేసీఆర్‌ను ఈ రాష్ట్రం నుంచి ఎందుకు తొలగించకూడదని పేర్కొన్నారు. ఉద్యమకారులకు పార్టీలో చోటు, దళితులకు మూడెకరాలు, దళిత సీఎం, ఉద్యోగ నియామకాలు, నిరుద్యోగ భృతి, డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు, పంచాయతీ, మున్సిపాలిటీలకు, ఆలయాలకు నిధులు ఇవ్వని కేసీఆర్ను ఈ రాష్ట్రం నుంచి ఎందుకు తొలగించకూడదు? అని సంజయ్ ప్రశ్నించారు.

**కేసీఆర్ కుటుంబంపై సెటైరికల్ ట్వీట్..**

అంతకు ముందు సీఎం కేసీఆర్ కుటుంబంపై బండి సంజయ్ సెటైరికల్గా మరో ట్వీట్ చేశారు. దేశంలో అత్యధిక వేతనం రూ.4.1 లక్షలు తీసుకుంటున్న ఏకైక సీఎం కేసీఆర్ అని పేర్కొన్నారు. ఆయన కుమారుడు కేటీఆర్ పరువు నష్టం విలువ రూ.100 కోట్లు అని, కుమార్తె కవిత వాచ్ ధర రూ.20లక్షలు అని విమర్శించారు. మరి ఈ రాష్ట్రంలో కుక్కల దాడిలో మరణించిన పిల్లల కుటుంబాలు, ర్యాగింగ్ బూతానికి బలైన బాధితులు, టీఎస్పీఎస్సీ పేపర్ లీకేజీ వల్ల నష్టపోయిన నిరుద్యోగుల విలువ ఎంత? అని సంజయ్ ప్రశ్నించారు.

# ఊసామాన్యుడి నడ్డి విరుస్తున్న

**-పెట్రో ధరలను విపరీతంగా పెంచిన మోదీ దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలి.. మున్సిపల్, ఐటీ శాఖ మంత్రి కేటీఆర్**

**-పెట్రో ధరల దోపిడీపై కేంద్రానికి లేఖ**



హైదరాబాద్, మార్చి 30 (మనం న్యూస్): పెట్రో ఉత్పత్తుల ధరలను విపరీతంగా పెంచి సామాన్యుల నడ్డి విరుస్తున్న కేంద్ర ప్రభుత్వం దేశ ప్రజలకు వెంటనే క్షమాపణ చెప్పాలి అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ డిమాండ్ చేశారు. చరిత్రలోఎప్పుడూ లేని విధంగా పెట్రోల్, డీజిల్ ధరలను అమాంతం పెంచేసి బీజేపీ ప్రభుత్వం దేశ ప్రజలను నిలు వునా దోచుకుంటున్నది మండిపడ్డారు. ఈ దోపిడీకి అంతర్జాతీయ ముడిచమురు ధరలను బూచిగా చూపించి కేంద్రం ఇంతకాలం చెప్పిన మాటలన్నీ కల్లబొల్లి కబుర్లేనని తేలిపోయిం దన్నారు. ఈ మేరకు పెట్రో ధరల దోపిడీపై కేంద్ర ప్రభుత్వానికి మంత్రి కేటీఆర్ బహిరంగ లేఖ రాశారు.

**కార్పొరేట్ మిత్రుల ఖజానాను నింపేందుకే..**

2013లో ఒక బ్యారెల్ ముడి చమురు ధర 110 డాలర్లు ఉన్నప్పుడు, దేశంలో లీటర్ పెట్రోల్ రేటు కేవలం రూ. 76 మాత్రమే. కానీ నేడు బ్యారెల్ ముడిచమురు రేటు దాదాపు సగం పడిపోయినా.. అంటే 66 డాలర్లకు తగ్గినా, ప్రస్తుతం పెట్రోల్ ధర లీటర్ రూ. 110 ఉండడమే ఇందుకు నిదర్శనం అని కేటీఆర్ పేర్కొన్నారు. అందుకే దేశంలో పెట్రోల్ ధరల పెంపునకు కారణం ముడిచమురు కాదని, మోదీ నిర్ణయించిన చమురు ధరలేనని మనం గతంలో చెప్పిన మాటలు అక్షర సత్యాలని మరోసారి రుజువైందని కేటీఆర్ తెలిపారు. కేవలం ముడి చమురును ఒక బూచిగా చూపించి తన కార్పొరేట్ మిత్రుల ఖజానాను లాభాలతో నింపేందుకు మోదీ ప్రభుత్వం( కౌఫీజీ వొట్టి ) అంతర్జాతీయ ముడి చమురులు ధరలతో ఏమాత్రం సంబంధం లేకుండా దేశంలో పెట్రోల్ ధరను అమాంతం పెంచుకుంటూ పోతున్నది అని కేటీఆర్ మండిపడ్డారు.

**ధరల భారంతో పేద, సామాన్య ప్రజలకు తీవ్ర ఇబ్బందులు**

పెట్రోల్ డీజిల్ ధరలను విపరీతంగా పెంచడం వల్ల దేశంలోని పేద, సామాన్య మధ్యతరగతి ప్రజానీకం ధరల భారంతో తీవ్రంగా ఇబ్బందులు పడుతోంది అని కేటీఆర్ తెలిపారు. 2014 నుంచి ఇప్పటిదాకా దాదాపు 45శాతం పైగా పెట్రో ధరల పెంపు వల్ల సరుకు రవాణా భారమై, సామాన్యుడు కొనుగోలు చేసే ప్రతి సరుకు ధర భారీగా పెరిగింది. నిత్యావసర వస్తువులు, కూరగాయల నుంచి మొదలుకొని పప్పు ఉప్పు వరకు అన్ని రకాల ప్రాథమిక అవసరాల ధరలు ఆకాశాన్ని అంటాయి. భారీగా పెరిగిన డీజిల్ ధరల వలన ప్రజా రవాణా వ్యవస్థ సంక్షోభం అంచున చేరుతోంది. అన్ని రాష్ట్రాల్లో ప్రజా రవాణా చార్జీలను పెంచా ల్సిన అనివార్య పరిస్థితిని కేంద్ర ప్రభుత్వం సృష్టిం చింది. అలాగే కేంద్ర ప్రభుత్వ వైఫల్యం వల్లగత 45 సంవత్సరాలలో ఎప్పుడు లేనంత ద్రవ్యోల్బ ణం దేశాన్ని పట్టిపీడిస్తోంది అని కేటీఆర్ ధ్వజమెత్తారు.

**దిగుమతి ముడిచమురును శుద్ధి చేసి మళ్లీ విదేశాలకు..**

ఇన్నాళ్లు అంతర్జాతీయ ముడి చమురు ధరల ప్రస్తావన లేదా ఉక్రెయిన్- రష్యా యుద్ధం పేరు చెప్పి దేశ ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నాన్ని మోదీ ప్రభుత్వం చేసింది అని కేటీఆర్ పేర్కొన్నారు. కానీ ఒకవైపు రష్యా నుంచి అత్యంత తక్కువ ధరకు చమురు దేశానికి భారీగా దిగుమతి చేసుకుంటున్నామని చెప్పుకుంటున్న కేంద్ర ప్రభుత్వం, మరోవైపు తక్కువ ధరకు ముడిచమురు అందుబాటులో ఉన్నా, ప్రజల జేబుల నుంచి పెట్రోల్ ధరల పేరుతో చేస్తున్న దోపిడీకి మాత్రం సమాధానం చెప్పడం లేదు. కేంద్ర ప్రభుత్వం చెబుతున్న రూ. 35 వేల కోట్ల ముడిచమురు పొదుపు ప్రయోజనమంతా కేవలం ఒకటి రెండు ఆయిల్ కంపెనీలకే దక్కిందన్నది వాస్తవం. దేశీయ వినియోగం పేరు చెప్పి భారీగా రష్యా నుంచి దిగుమతి చేసుకున్న ముడిచమురును, శుద్ధి చేసి తిరిగి విదేశాలకు అమ్ముకుంటున్న కీలకమైన విషయాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రజలకు చెప్పకుండా దాచి ఉంచుతుందన్నది. తక్కువ ధరకు ముడి చమురును కొని తిరిగి విదేశాలకే పెట్రోలు అమ్ముతున్న కంపెనీలకు వచ్చిన అడ్డగోలు లాభాలను దృష్టిలో పెట్టుకుని, దానిపై ప్రభుత్వానికి వచ్చే విండ్ ఫాల్ పన్నును కేంద్ర ప్రభుత్వం తగ్గించిన విషయాన్ని గమనించాలి. కార్పొరేట్ కంపెనీలకు పన్నులు తగ్గించినప్పటికీ.. దేశ ప్రజల పట్ల మాత్రం పెట్రోల్ పేరుతో దోపిడీని కొనసాగిస్తున్న కఠినాత్ముడు ప్రధాన మంత్రి మోదీ అని ప్రజలు గుర్తుంచుకోవాలని కోరుతున్నాను అని కేటీఆర్ పేర్కొన్నారు.

**పెట్రోల్ రేటును తగ్గించాలని డిమాండ్..**

అలాగే అంతర్జాతీయ మార్కెట్లో ముడి చమురు ధర 2013 సంవత్సరంలో ఉన్న స్థాయికి పడిపోయిన నేపథ్యంలో భారీగా పెంచిన, పెట్రోల్ రేటును తగ్గించాలని డిమాండ్ చేస్తున్నాను కేటీఆర్ పేర్కొన్నారు. ఇప్పటికైనా ప్రధానమంత్రి మోదీ సారథ్యంలోని భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం దేశ ప్రజల నుంచి పెట్రోల్ ధరల రూపంలో చేస్తున్న దోపిడీని ఆపాలని డిమాండ్ చేస్తున్నాను. మరోవైపు తెలంగాణ లాంటి రాష్ట్రాలు 2014 నుంచి ఒక్క రూపాయి వ్యాట్ను పెంచకున్నా, కేంద్ర ప్రభుత్వం మాత్రం సెస్సుల పేరుతో రూ. 30 లక్షల కోట్లకు పైగా ప్రజల నుంచి కొల్లగొట్టింది. కానీ ఈ నెపాన్ని రాష్ట్ర ప్రభుత్వం పైకి నెట్టి పబ్బం గడుపుకునే ప్రయత్నాలు చేస్తున్నది. అంతర్జాతీయంగా ముడిచమురు ధర 70 డాలర్ల లోపు చేరిన నేపథ్యంలో ఆ మేరకు పెట్రోల్ రేటును తగ్గించేందుకు కేంద్రం విధించిన సెస్సులను పూర్తిగా ఎత్తివేయాలి. పెట్రోల్ ధరలు తగ్గాలంటే దాన్ని జీఎస్టీ పరిధిలోకి తీసుకురావాలని కేంద్ర ప్రభుత్వంలోని బాధ్యత కలిగిన మంత్రులు చెప్పడం గురువింజ సామెతను తలపిస్తుంది. జీఎస్టీ పరిధిలో ఉన్న వంటగ్యాస్ సిలిండర్ ధరను రూ. 400 నుంచి రూ. 1200 కు పెంచిన అసమర్థ కేంద్ర ప్రభుత్వం ఢిల్లీలో ఉన్నది. ప్రపంచంలోనే అత్యధికంగా గ్యాస్ సిలిండర్ ధర పెంచిన బీజేపీ ప్రభుత్వం రాష్ట్రాలకు కల్లబొల్లి కబుర్లు చెప్పడం అర్ధరహితం. ఇప్పటికే జీఎస్టీ పరిధిలో ఉన్న సిలిండర్ ధరలను కేంద్రం ఎందుకు తగ్గించలేకపోయిందో ముందు సమాధానం చెప్పాలి అని కేటీఆర్ డిమాండ్ చేశారు.

**పెట్రో భారం తగ్గాలంటే.. బీజేపీని వదిలించుకోవడమే ఏకైక మార్గం..**

ఈ ధరల పెరుగుదల అంశం పార్లమెంటులో చర్చకు రాకుండా కేంద్ర ప్రభుత్వం కుట్రలు చేస్తుంది. అయితే దేశ ప్రజలు మోడీ ప్రభుత్వం చేస్తున్న ఈ పెట్రో దోపిడీని గమనిస్తున్నారు. పెరిగిన పెట్రోల ధరల తాలూకు దుష్పరిణామాలను అనుభవిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వమే ఒక దోపిడీదారుగా మారి ప్రజల జేబులో నుంచి దోచుకుంటున్న పెట్రో భారం తగ్గాలంటే, భారతీయ జనతా పార్టీని వదిలించుకోవడమే ఏకైక మార్గం. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం ఈ దోపిడీని ఆపాలి, లేకుంటే ప్రజల చేతిలో కేంద్ర ప్రభుత్వానికి గుణపాఠం తప్పదు అని కేటీఆర్ హెచ్చరించారు.

# అంగరంగ వైభవంగా -సీతారాముల కళ్యాణం

**- స్వామి వారికి పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించిన మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి**

**- భారీగా తరలివచ్చిన భక్తులు**

**- భక్తి శ్రద్ధలతో కళ్యాణాన్ని వీక్షించి పులకించిన భక్తకోటి**












భద్రాచలం, మార్చి 30 (మనం న్యూస్): భద్రాద్రి పుణ్యక్షేత్రంలోని మిధిలా స్టేడియంలో శ్రీ సీతారాముల కళ్యాణం మహోత్సవాన్ని వేద మంత్రోత్సవాలు, మంగళవాయిద్యాల మధ్య కమనీయంగా నిర్వహించారు. భక్తుల భక్తిభావంతో, భక్తిశ్రద్ధలతో శ్రీ రామ జయ రామ జయ జయ రామ ధ్వనుల మధ్య అభిజిత్ ముహూర్తాన శ్రీ సీతారాముల కళ్యాణం కమనీయంగా కన్నుల పండువగా జరిగింది. శ్రీ రామ భక్తుడైన భక్త రామదాసు చేయించిన ఆభరణాలను అలంకరించుకుని రామయ్య పెండ్లి కొడుకుగా, సీతమ్మ పెండ్లి కుమార్తెగా దర్శనమిచ్చారు. సుముర్తాన జీలకర్ర, బెల్లం పెట్టారు. అనంతరం మాంగళ్యధారణ జరిగింది. ఆనవాయితీగా వస్తున్న రాములోరికి రాష్ట్ర ప్రభుత్వము తరపున రాష్ట్ర దేవాదాయ ఇంద్రకరణ్ రెడ్డి దంపతులు ముత్యాల తలంబ్రాలు, పట్టు వస్త్రాలు సమర్పించారు. టిటిడి తరపున స్వామివారికి పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించుకున్నారు. వేడుకలకు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. రాష్ట్ర నలుమూల నుండి అధిక సంఖ్యలో తరలివచ్చారు. భద్రాద్రి ఆసాంతం భక్తుల సందడితో నిండిపోయింది. శ్రీరామ నామస్మరణతో భద్రగిరి మారుమోగింది. శ్రీసీతా రాముల కళ్యాణ ఉత్సవాలు నిర్వహించడంతో రాష్ట్ర నలుమూల నుండి భక్తకోటి జనం కుటుంబ సభ్యులతో తరలివచ్చి స్వామి వారి కళ్యాణాన్ని తిలకించి, స్వామి దర్శనభాగ్యం పొంది పునితులైనారు. పెద్దఎత్తున భక్తులు తరలి వచ్చే అవకాశం ఉన్నందున జిల్లా కలెక్టర్ నేతృత్వంలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా ఏర్పాట్లు చేశారు.

**భక్తులకు సమగ్ర సమాచారం అందిస్తే ఉత్సవాలు విజయవంత**

మైనట్లేనని, గతంలో 5 సమాచార కేంద్రాలను 25 ఏర్పాటు చేపించి భక్తుల కోసం ప్రత్యేకంగా మల్టీ కలర్ సమాచార కరపత్రాలను తయారు చేపించారు. ప్రతి ఒక్కరికి తలంబ్రాలు అందాలని 175 క్వింటాలు తలంబ్రాలు సిద్ధం చేశారు. గతంలో 15 కేంద్రాలు మాత్రమే తలంబ్రాలు కొరకు ఏర్పాటు చేసేవారు. ఈ సంవత్సరం దాదాపు 80 తలంబ్రాలు కేంద్రాలు ఏర్పాటు చేపించారు. సెక్టార్లో భక్తులు ఇబ్బంది పడకుండా ప్రతి సెక్టార్ కు రెవెన్యూ, పోలీస్ అధికారులతో పాటు జిల్లా అధికారులను నియమించారు. పట్టణంలో పార్కింగ్ ప్రాంతాల సమాచారం భక్తులు తెలుసుకునే విధంగా ముందుండి అవగాహన కల్పించారు. సమాచార శాఖ ద్వారా 25 సమాచార కేంద్రాలు ఏర్పాటుతో పాటు కళ్యాణ మండపం నుండి పట్టణం మొత్తం రామ నామం వినిపించే విడిగా మైక్ లు ఏర్పాటు చేపించారు. ఎస్పీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోలీస్ బలగాలను ఏర్పాటు చేశారు. వేడుకలు అంగరంగ వైభవంగా, అధ్యతం భక్తి భావంతో జరగడం పట్ల జిల్లా కలెక్టర్ అనుదీప్ హర్షం వ్యక్తం చేశారు. వేడుకలు నిర్వహణలో భాగస్వాములైన ప్రతి ఒక్కరికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఎమ్మెల్సీ తాతా మధు, దేవాదాయ శాఖ కమిషనర్ అనిల్ కుమార్, భద్రాచలం శాసనసభ్యులు పొదెం వీరయ్య, ఖమ్మం కలెక్టర్ వీపీ గౌతం, ఐటిడిఎ పిఒ గౌతమ్ పోట్రూ, ఖమ్మం జడ్పీ చైర్మన్, లింగాల కమల్ రాజు, దేవస్థానం ఈవో, ఎస్పీ, భద్రాద్రి సబ్ కలెక్టర్ , ఏఎస్పీ తదితరులు పాల్గొన్నారు.











# ఐపీఎల్‌లో ఫాస్టెస్ట్ హాఫ్ సెంచరీలు చేసి బ్యాటర్లు వీరే..



న్యూఢిల్లీ:ఐపీఎల్ సంగ్రామానికి మరికొన్ని గంటలే మిగిలి ఉన్నాయి. రేపటి నుంచి క్రికెట్ లవర్స్‌కి ఇండియన్ ప్రీమియర్ లీగ్(ఐపీఎల్) వినోదం పంచబోతోంది. రేపు గుజరాత్ టైటాన్స్, చెన్నై సూపర్ కింగ్స్ పోటీపడబోతున్నాయి. ఐపీఎల్ అంటేనే ఊర కొట్టుడు.. 20 ఓవర్లలో ప్రేక్షకులకు కావాల్సిన వినోదం అందిస్తుంటుంది. రేపు ప్రారంభం అవబోతున్న ఐపీఎల్ లో మొత్తం 10 జట్లు పోటీపడుతాయి. రెండు నెలల పాటు వినో దాన్ని పంచబోతోంది. అయితే ఇప్పటి వరకు ఐపీఎల్ లో అత్యంత వేగంగా 50 పరుగులు సాధించిన జాబితాను పరిశీలిస్తే కేఎల్ రాహుల్ నుంచి ఆడమ్ గిల్క్రిస్ట్ దాకా చాలా మందే ఉన్నారు. ఐపీఎల్ హిస్టరీలోనే అత్యంత వేగవంతమైన హాఫ్ సెంచరీ కేఎల్ రాహుల్, పాట్ కమిన్స్ పేరుతో ఉంది. వీరిద్దరు కేవలం 14 బంతుల్లోనే 50 పరుగులు సాధించారు. ఇప్పటి వరకు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ, సూర్యకుమార్ యాదవ్, డేవిడ్ వార్నర్, కేఎల్ రాహుల్, బోస్ బట్లర్ వంటి ఆటగాళ్లు ఫాస్టెస్ట్ ఫిఫ్టీ చేసిన ఆటగాళ్ల జాబితాలో ఉన్నారు. 2018లో కేఎల్ రాహుల్ ఢిల్లీ క్యాపిటల్స్ పై కింగ్స్ ఎలెవన్ పంజాబ్ తో జరిగిన మ్యాచ్ లో 14 బంతుల్లోనే ఫిఫ్టీ కొట్టాడు.ఐపీఎల్ హిస్టరీలో ఫాస్టెస్ట్ హాఫ్ సెంచరీలు:

- కేఎల్ రాహుల్-14
- పాట్ కమిన్స్-14
- యూసఫ్ పఠాన్-15
- సునీల్ నరైన్-15
- సురేష్ రైనా-16
- ఇషాన్ కిషన్-16
- క్రిస్ గేల్-17
- హర్దిక్ పాండ్యా-17
- పోలార్డ్-17
- ఆడమ్ గిల్ క్రిస్ట్-17

# వరల్డ్ కప్ అర్హత కోసం సౌతాఫ్రికా అవస్థలు



న్యూఢిల్లీ: క్రికెట్ ప్రపంచ కప్ 2023 ఈ ఏడాది అక్టోబర్-నవంబర్లో భారతదేశంలో నిర్వహించేందుకు సిద్ధంగా ఉంది. న్యూజిలాండ్, ఇంగ్లండ్, ఇండియా, ఆస్ట్రేలియా, బంగ్లాదేశ్, పాకిస్థాన్ మరియు ఆఫ్ఘనిస్తాన్ వంటి జట్లు ఇప్పటికే ఈ ఈవెంట్కు అర్హత సాధించాయి. దక్షిణాఫ్రికా, శ్రీలంక మరియు వెస్టిండీస్ మెగా క్రికెట్ ఈవెంట్కు ప్రత్యక్ష అర్హత కోసం ఇప్పటికీ వెనుకబడి ఉన్నాయి. నెదర్లాండ్స్తో రెండు మ్యాచ్ల సిరీస్ మిగిలి ఉన్నందున దక్షిణాఫ్రికా నేరుగా అర్హత సాధించడానికి అత్యుత్తమ స్థానాల్లో ఒకటిగా కనిపిస్తోంది. దక్షిణాఫ్రికా ఇటీవల వెస్టిండీస్తో మూడు వన్డేల సిరీస్ను 1-1 తేడాతో ముగించింది. ఇప్పుడు, దక్షిణాఫ్రికాకు నెదర్లాండ్స్తో కేవలం ఒక సిరీస్ మాత్రమే మిగిలి ఉంది.. ఇప్పుడు సిరీస్ను గెలుచుకోవడంతో వారు వరల్ కప్ కి అర్హత సాధించడంలో ముఖ్యమైనది.. తద్వారా వారు నేరుగా ఐఇఇ పురుషుల వ్రైఐ క్రికెట్ ప్రపంచ కప్కు అర్హత సాధించగలరు. బావుమా నేతృత్వంలోని దక్షిణాఫ్రికా నెదర్లాండ్స్తో రేపు బెనోనిలో ప్రారంభమయ్యే రెండు మ్యాచ్ల వన్డే సిరీస్ ఆడనుంది. సిరీస్ యొక్క ప్రాముఖ్యత దృష్ట్యా దక్షిణాఫ్రికా జట్టు క్వింటన్ డి కాక్, మార్కో జాన్సెన్, హెన్రిచ్ క్లాసెన్, సిసాండా మగాలా, ఐడెన్ మార్క్రామ్, డేవిడ్ మిల్లర్, లుంగి ఎన్గిడి మరియు అన్రిచ్ నార్జే వంటి ఆటగాళ్లతో కూడిన పూర్తి స్థాయి జట్టును ప్రకటించింది.ఐసీసీ పురుషుల క్రికెట్ వరల్ కప్ సూపర్ లీగ్ పాయింట్ల పట్టికలో దక్షిణాఫ్రికా ప్రస్తుతం 19 మ్యాచ్లలో ఏడు విజయాలు మరియు 78 పాయింట్లతో పదో స్థానంలో ఉంది. పాయింట్ల పట్టికలో లాస్ట్ పోజిషల్ లో ఉన్నందున, ఆ జట్టు నెదర్లాండ్స్తో తమ రెండు మ్యాచ్లను గెలిస్తే సుమారు 98 పాయింట్లకు చేరుకునే అవకాశం ఉంటుంది. ప్రస్తుతం 88 పాయింట్లతో ఎనిమిదో స్థానంలో ఉన్న వెస్టిండీస్పై భారం పడుతుంది. ఐఇఇ పురుషుల క్రికెట్ ప్రపంచ కప్ సూపర్ లీగ్లోని ప్రతి గేమ్కు 10 పాయింట్లు ఉంటుంది. దక్షిణా ఫ్రికాతో పాటు, న్యూజిలాండ్తో మూడు మ్యాచ్ల వ్రైఐ సిరీస్లో ఆడుతున్న శ్రీలంక వారి రెండవ వ్రైఐ తర్వాత క్రైస్ట్చర్చ్ వాష్ అవుట్ అయిన తర్వాత ఐఇఇ పురుషుల వ్రైఐ క్రికెట్ ప్రపంచ కప్లో నేరుగా ప్రవేశించే అవకాశం కోల్పోయింది. ప్రస్తుతం శ్రీలంక జట్టు 81 పాయింట్లతో తొమ్మిదో స్థానంలో ఉంది. సందర్శకులు మొదటి వ్రైఐలో 198 పరుగుల తేడాతో కివీస్తో ఓడిపోయింది. ఇప్పుడు ప్రపంచ కప్ 2023 ప్రత్యక్ష అర్హత కోసం తమ ఆశలను సజీవంగా ఉంచుకోవడానికి ఆతిథ్య జట్టుతో జరిగిన మూడవ వన్డే రూపంలో శ్రీలంకకు చివరి అవకాశం ఉంది.

# ఈ సీజన్‌లో రోహిత్ నాలుగో స్థానంలో ఆడాలి..

## టీమిండియా మాజీ కోచ్ అనిల్ కుంబ్లే



న్యూఢిల్లీ: పదహారో సీజన్ ఇండియన్ ప్రీమియర్ లీగ్ రేపటితో మొదలు కానుంది. ఐదు సార్లు చాంపియన్ ముంబై ఇండియన్స్(ఋుఝఛ్చజీ ఐఞఛీజ్చీుఽట) జట్టు ఆరో టైటిల్ కన్నేసింది. అయితే.. ఆ జట్టును గత కొంత కాలంగా మిడిలార్డర్ సమస్య వేధిస్తోంది. ఈ ప్రాబ్లమ్‌కు టీమిండియా మాజీ కోచ్ అనిల్ కుంబ్లే ఒక సలహా ఇచ్చాడు. కెప్టెన్ రోహిత్ శర్మ నాలుగో స్థానంలో ఆడాలని అతను అభిప్రాయపడ్డాడు. అందుకు కారణం కూడా చెప్పుకొచ్చాడు.'ప్రస్తుత టీమ్లో ముంబైకి మిడిలార్డర్లో అనుభవమున్న ఆటగాడు ఎంతో అవసరం. అందుకని రోహత్ ఈసారి నాలుగో స్థానంలో బ్యాటింగ్‌కు రావాలి. అతను ఏడు నుంచి 15 ఓవర్లు క్రీజులో ఉండడం ముంబైకి ఎంతో ముఖ్యం' అని కుంబ్లే తెలిపాడు. ఈ సీజన్ మొదటి మ్యాచ్‌లో ముంబై జట్టు, రాయల్ చాలెంజర్స్ బెంగళూరుతో ఏప్రిల్ 2న తలపడనుంది.

**బుమ్రా లేకపోవడంతో..**

పదిహేనో సీజన్‌లో ముంబై ఇండియన్స్ తీవ్రంగా నిరాశ పరిచింది. అన్ని విభాగాల్లో విఫలమైన రోహిత్ సేన ప్లే ఆఫ్స్కు చేరలేకపోయింది. దాంతో, ఈసారి అద్భుతంగా రాణించాలని భావిస్తోంది. రోహిత్ శర్మ, ఇషాన్ కిషన్, సూర్యకుమార్ యాదవ్, ఆల్రౌండర్ కామెరూన్ గ్రీన్, బ్రెవిస్లతో బ్యాటింగ్ యూనిట్ బలంగా ఉంది. అయితే.. స్పీడ్స్టర్ జస్ప్రీత్ బుమ్రా సీజన్ మొత్తానికి దూరమవ్వడం ఆ జట్టుకు పెద్ద లోటు. ఇంగ్లండ్ స్టార్ జోఫ్రా ఆర్చర్తో పాటు మిగతా బౌలర్లు రాణించడంపై ఆ జట్టు విజయావకాశాలు ఆధారపడి ఉన్నాయి.

**అట్టహాసంగా ఆరంభ వేడుక**

అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోడీ స్టేడియంలో రేపు (మార్చి 31న) ఐపీఎల్ పండుగ షురూ కానుంది. సాయంత్రం 5:30 గంటల నుంచి ఓపెనింగ్ సెరమొనీ జరగనుంది. బీసీసీఐ అధ్యక్షుడు రోజర్ బిన్నీ, కార్యదర్శి జై షాతో పాటు పలువురు అధికారులు టోర్నీ ప్రారంభ వేడుకలకు హాజరుకానున్నారు. ఇండియా క్రష్గా పేరొందిన కన్నడభామ రష్మిక మందాన, మిల్క్‌బ్యూటీ తమన్నా భాటియా ఆరంభ వేడుకల్లో డాన్స్తో అలరించనున్నారు. బాలీవుడ్ పాపులర్ సింగర్ అర్జిత్ సింగ్ తన గాత్రంతో అభిమానులను ఫిదా చేయనున్నాడు. అనంతరం పది జట్ల కెప్టెన్లు ట్రోఫీని ఆవిష్కరించనున్నారు. తొలి మ్యాచ్లో డిఫెండింగ్ చాంపియన్ గుజరాత్ టైటన్స్, నాలుగుసార్లు చాంపియన్ చెన్నై సూపర్ కింగ్స్ తలపడనున్నాయి.

# అత్యంత చెత్త బంతికి వికెట్..

## క్రికెట్ చరిత్రలో తొలిసారేమో!



న్యూఢిల్లీ: బ్యాటర్‌ను ఔట్ చేయడానికి బౌలర్ యత్నిస్తాడు. ఒక వేళ అద్భుతమైన బంతితో క్లీన్బౌల్ చేయొచ్చు లేదా ఎల్బీగా వికెట్ల ముందు అడ్డుకోవచ్చు. బ్యాటర్ భారీ షాట్ ఆడి క్యాచ్గా పెవిలియన్కు చేరొచ్చు. ఇలా ఔట్ కావడం క్రికెట్లో సర్వసాధారణమే. కానీ, ఇప్పుడు మీరు చూడబోయే వికెట్ ఇప్పటి వరకు క్రికెట్ చరిత్రలో తొలిసారి అవుతుందేమో. మరి అలా ఔటైన.. ఆ విధంగా అద్భుతమైన చెత్త బంతిని విసిరి మరీ వికెట్ పడిన మ్యాచ్ వీడియో సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది.ఈ వీడియోపై న్యూజిలాండ్ స్టార్ ఆటగాడు జిమ్మీ నీషమ్ స్పందించడం విశేషం. క్రికెట్ చరిత్రలో చట్టబద్ధంగా ఇలాంటి చెత్తబంతికి వికెట్ రావడం అద్భుతమని ట్వీట్ చేశాడు. అయితే ఈ మ్యాచ్ జరిగింది ఇప్పుడు కాదు సుమా.. నాలుగేళ్ల కిందట జరిగిన ఈ వీడియో ఇప్పుడు మళ్లీ వైరల్గా మారింది. జాతీయ టీ20 కప్ సందర్భంగా పాకిస్థాన్ ఆటగాడు మహమ్మద్ ఇలియాస్ అత్యంత చెత్త బంతికి వికెట్ తీసిన బౌలర్గా రికార్డు సృష్టించాడు.బ్యాటర్ జియాన్ అబ్బాస్ ఆడుతుండగా ఇలియాస్ లెగ్సైడ్ భారీ వైడ్ వేశాడు. అయితే అబ్బాస్ మాత్రం ఆ బంతిని వెంటాడి మరీ కీపర్ చేతికి క్యాచ్ ఇచ్చి ఔట్ కావడం విచిత్రం. కీపర్ ఏమాత్రం తడబాటుకు గురి కాకుండా క్యాచ్ను ఒడిసిపట్టాడు. దీంతో నెటిజన్లు సదరు బ్యాటర్ను కామెంట్లతో ట్రోల్ చేశారు. ఇలాంటి చెత్త బంతికి కూడా ఔట్ కావడం అత్యంత దారుణమని వ్యాఖ్యలు చేశారు.

# 95 ఏళ్ల వయసులో అద్భుతాలు చేసిన అథ్లెటిక్స్



న్యూఢిల్లీ: ఇండియాకు చెందిన భగవానీ దేవి డాగర్ 95 ఏళ్ల వయసులో అథ్లెటిక్స్ లో అద్భుతాలు చేస్తోంది. వయసు పెరుగుతుననా.. మెడల్స్ కొట్టాలన్న ఆమె ఆకాంక్ష మరింత ఎక్కువగా పెరిగింది. పోలాండ్ లోని టొరున్‌లో జరిగిన తొమ్మిదో వరల్ మాస్టర్ అథ్లెటిక్స్ ఇండోర్ ఛాంపియన్ షిప్ లో సత్తా చాటింది. 60 మీటర్ల రన్నింగ్, షాట్ పుట్, డిస్క్ త్రో ఈవెంట్స్ లో భగవానీ డాగర్ స్వర్ణ పతకాలు సాధించింది. ఈ బామ్మ గతేడాది కూడా వరల్ మాస్టర్ అథ్లెటిక్స్ ఇండోర్ ఛాంపియర్ షిప్ అవార్డ్ సాధించింది. 2022లో ఒక గోల్డ్, రెండు బ్రాంజ్ మెడల్స్ గెలుచుకుంది. హర్యానాలోని ఖేడ్ కా గ్రామానికి చెందిన భగవానీ దేవి డాగర్ కు 12ఏళ్ల వయసులోనే వివాహం జరిగింది. 30 ఏళ్ల వయసులో భర్తను కోల్పోయింది. ఆ తర్వాత రెండో వివాహం చేసుకోవడానికి ఆమె ఇష్టపడలేదు.. అప్పటికే తన నాలుగేళ్ల కూతురు, కడుపులో పెరుగుతున్న మరో బిడ్డ కోసం ఈ నిర్ణయం తీసుకుంది. అయితే నాలుగేళ్ల తర్వాత అనారోగ్యం తన ఎనిమిదేళ్ల కూతురిని బలి తీసుకుంది.అయితే తాను ధైర్యం కోల్పోకుండా కూలీ, వ్యవసాయం పనులు చేసి కొడుకును పెంచి పెద్ద చేసింది. ఆమె కొడుకు ఢిల్లీ మున్సిపాల్ కార్పోరేషన్ లో క్లర్క్ గా ప్రభుత్వ ఉద్యోగం రావడంతో ఆర్థిక పరిస్థితి మెరుగైంది. కొడుక్కి పెళ్లి చేసిన అనంతరం అథ్లెటిక్స్ పై దృష్టి సారించింది. అక్కడి నుంచి తన ఫిట్ నెస్ ను కాపాడుకుంటూ వచ్చిన ఆమె 80 ఏళ్ల వయసులో తొలిసారి 100 మీటర్ల రన్నింగ్ లో పాల్గొంది. అక్కడ నుంచి ఆమె వెనుదిరిగి చూసుకోవాల్సిన అవసరం రాలేదు. అంచెలంచెలుగా ఎదుగుతూ.. తాజాగా 95 ఏళ్ల వయసులో మూడు స్వర్ణ పతకాలు కొల్లగొట్టి ఔరా అనిపించింది. ఇక భగవానీ దేవీ పెద్ద మనువడు వికాస్ డాగర్ పారా అథ్లెట్ గా రాణిస్తున్నడు. ఇప్పటికే అథ్లెటిక్స్ లో ఎన్నో పథకాలు సాధించిన వికాస్ డాగర్ ఖేల్ రత్న తో పాటు పలు అవార్డులను అందుకున్నాడు.

# విరాట్ - షారుక్ ఖాన్ ఫ్యాన్స్ ట్విటర్ వార్..



న్యూఢిల్లీ: సామాజిక మాధ్యమాల ట్రెండ్ మొదలయ్యాక సామాన్యుడు తన అభిప్రాయాలను నిరభ్యంతరంగా వెల్లడిస్తున్నాడు. అలాగే, తమకు నచ్చని వాటిపైనా స్పందించడానికి వాటిని వేదికలుగా మార్చేసుకుంటున్నారు. కొందరేమో హుందాగా తమ అభిప్రాయాలను చెబుతుంటే.. మరికొందరు అసభ్యపదజాలంతో విరుచుకుపడుతూ విమర్శలకు గురవుతున్నారు. తాజాగా ఇండియన్ ప్రీమియర్ లీగ్ ప్రారంభం కానున్న నేపథ్యంలో సోషల్ మీడియా వేదికగా ఓ చర్చ జరిగింది. ఇప్పుడిదే ఇద్దరు స్టార్ల అభిమానుల మధ్య వాదోపవాదాలకు కారణమైంది. టీమ్ఇండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ, బాలీవుడ్ బాద్షా షారుక్ ఖాన్.. వీరిద్దరిలో ఎవరిది గొప్ప వ్యక్తిత్వం..? అంతర్జాతీయంగా ఎచీవర్ ఎవరు? అనే విషయాలపై రెండు రోజుల కిందట ఓ ట్విటర్ యూజర్ పోలింగ్ నిర్వహించాడు. ఎక్కువ మంది విరాట్ కోహ్లీ (54.4 శాతం) వైపు మొగ్గు చూపగా.. షారుఖ్ ఖాన్కు 45.6 శాతం మంది మద్దతుగా నిలిచారు. ఈ క్రమంలో విరాట్, షారుఖ్ అభిమానుల మధ్య చర్చ జరిగింది. కొందరేమో కోహ్లీ గ్రేట్ అంటూ పోస్టులు పెట్టగా.. మరికొందరు షారుక్కు అంతర్జాతీయంగా ఫ్యాన్స్ ఎక్కువగా ఉన్నారని బలనిరూపణకు దిగారు. అయితే ఓ ట్విటర్ యూజర్ మాత్రం అద్భుతమైన ట్వీట్తో ఆకట్టుకున్నాడు. గత టీ20 ప్రపంచకప్లో విరాట్ సూపర్ ఇన్నింగ్స్తో పాకిస్థాపై భారత్ను గెలిపించిన విషయం తెలిసిందే. ఆ సందర్భంగా కోహ్లీని షారుక్ ఖాన్ అభినందించాడు. ఆ ట్వీట్ను షేర్ చేసిన సదరు యూజర్ వారిద్దరూ (విరాట్, షారుక్) గొప్పవారేనని పోస్టు పెట్టాడు.

# పుష్ప 2లో నేను.. చాలా హ్యాపీగా ఉంది



లేడీ పవర్ స్టార్ సాయి పల్లవి ప్రస్తుతం సినిమాలు చేయడం లేదు. గార్గి తరువాత అమ్మడు ఒక్క కొత్త ప్రాజెక్ట్ ను కూడా ప్రకటించింది లేదు. అయితే ఆమె సినిమాలకు గుడ్ బై చెప్పిందని, తాను తన డాక్టర్ వృత్తిని కొనసాగిస్తుందని వార్తలు వచ్చాయి. వాటిపై క్లారిటీ కూడా రాలేదు. ఇకపోతే ఇంకోపక్క ఆమె.. పుష్ప 2 చిత్రంలో అల్లు అర్జున్ సరసన నటిస్తుందని వార్తలు గుప్పుమన్నాయి. ఇద్దరు స్టార్ డ్యాన్సర్లు ఒక సాంగ్ లో చేస్తే చూడాలని అభిమానులందరూ ఎంతగానో ఎదురు చూస్తున్నారు. అయితే అందులో నిజం లేదని సాయి పల్లవి చెప్పడంతో అభిమానులు నిరాశకు గురయ్యారు. పుష్ప 2 కోసం తనను ఎవరు సంప్రదించలేదని ఆమె ఒక ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చింది. పుష్ప 2 లో నేను లేను.. కానీ, చాలా హ్యాపీ గా ఉంది. అలాంటి సినిమాలో నేను ఉన్నాను అని అనుకున్నందుకు అని నవ్వుకుంటూ చెప్పుకొచ్చింది. ప్రస్తుతం ఈ వ్యాఖ్యలు నెట్టింట వైరల్ గా మారాయి.ఇకపోతే అల్లు అర్జున్, రష్మిక జంటగా సుకుమార్ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం పుష్ప. ఈ సినిమాతోనే బన్నీ ఐకాన్ స్టార్ గా మారాడు. ఇక పుష్ప 2 కోసం ప్రస్తుతం అందరూ ఎంతగానో ఎదురుచూస్తున్నారు. ఈ సినిమా మొదలైనప్పటినుంచి ఏవేవో రూమర్స్ వస్తూనే ఉన్నాయి. రష్మిక పాత్ర చనిపోతుందని, ఆమె ప్లేస్ లో ఇంకో హీరోయిన్ వస్తుందని చెప్పుకొచ్చారు. ఆ తరువాత సమంత.. పుష్ప 2లో హీరోయిన్ అని, సాయి పల్లవి హీరోయిన్ అని ఇలా రకరకాలుగా చెప్పుకొచ్చారు. అయితే అవేమి నిజాలు కావని మేకర్స్ఎప్పటికప్పుడు చెప్తూనే ఉన్నారు. అయినా ఈ రూమర్స్ ఆగడం లేదు. ఈ రూమర్స్ కు చెక్ పడాలంటే పుష్ప 2 రావాల్సిందే మరి.

# సైలెంట్‌గా సెన్సార్ పూర్తిచేసుకున్న రావణాసుర!




మాస్ మహారాజా రవితేజ మోస్ట్ ఎవైటెడ్ క్రైమ్ యాక్షన్ థ్రిల్లర్ 'రావణాసుర'. సుధీర్ వర్మ దర్శకత్వంలో అభిషేక్ నామా, రవితేజ ఈ మూవీని నిర్మించారు. సుశాంత్, అను ఇమ్మాన్యుయేల్, మేఘా ఆకాష్, ఫరియా అబ్దుల్లా, దక్షా నాగర్కర్, పూజిత పొన్నాడ, రావు రమేష్, మురళీ శర్మ, సంపత్ రాజ్, నితిన్ మెహతా, సత్య, జయ ప్రకాష్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. ఏప్రిల్ 7న ఈ మూవీ పాన్ ఇండియా స్థాయిలో ఐదు భాషల్లో విడుదల కాబోతోంది. ఇటీవల విడుదలైన ట్రైలర్ కూడా సోషల్ మీడియాలో హల్చల్ చేస్తూ 15 మిలియన్ వ్యూస్ ను దాటేసింది.ఇదిలా ఉంటే 'రావణాసుర' మూవీ సెన్సార్ కార్యక్రమాలను సైలెంట్ గా కానిచ్చేశారని తెలుస్తోంది. ఈ రోజు శ్రీరామనవమి సందర్భంగా విడుదల చేసిన పోస్టర్ ను చూస్తే కానీ ఆ విషయం ఎవరికీ తెలియదు. 'రావణాసుర' మూవీకి 'ఎ' సర్టిఫికెట్ ఇచ్చినట్టు పోస్టర్ లో రైట్ సైడ్ కార్నర్ లో చిన్నగా ఉంది. రవితేజ చిత్రాలకు సహజంగా యు/ఎ సర్టిఫికెట్ వస్తుంటుంది. యూత్, ఫ్యామిలీ ఆడియెన్స్ తో పాటు రవితేజ సినిమాలు చూడటానికి చిన్నపిల్లలు సైతం ఇష్టపడుతుంటారు. దాంతో సహజంగా మేకర్స్ 'యు/ఎ' సర్టిఫికెట్ కోసమే పట్టుబడతారు. కానీ ఇప్పుడు 'రావణాసుర'కు 'ఎ' సర్టిఫికెట్ ఇచ్చారంటే ఇందులో మాస్ ను దృష్టిలో పెట్టుకుని యాక్షన్ ఎపిసోడ్స్ ను భారీగా చిత్రీకరించి ఉండొచ్చనే మాట వినిపిస్తోంది. క్రిమినల్ లాయర్ గా నటించిన రవితేజ పూర్వాశ్రమంలో క్రిమినల్ కూడా అనే విషయం ఇటీవల విడుదలైన ట్రైలర్ చూస్తుంటే అర్థమౌతోంది. భీమ్స్ సిసిరోలియో పాటలకు స్వర రచన చేయగా, హర్షవర్ధన్ రామేశ్వర్ బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందించారు.

మనం సినిమా

# ఆకట్టుకుంటున్న గోపీచంద్, జగపతిబాబు లుక్




మ్యాచో స్టార్ గోపీచంద్ నటిస్తున్న తాజా చిత్రం రామబాణం. గతంలో గోపీచంద్‌కి లక్ష్యం, లౌక్యం వంటి హిట్స్ ఇచ్చిన డైరెక్టర్ శ్రీవాస్ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నారు. గోపీచంద్‌కి ఇది మూడో చిత్రం. ఈ వేసవి కానుకగా ఈ సినిమాను విడుదల చేసేందుకు మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. ఇవాళ (గురువారం) శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని ఈ సినిమా నుంచి కొత్త పోస్టర్‌ని విడుదల చేశారు.ఇందులో గోపీచంద్‌తో పాటు జగపతి బాబు కూడా ఉన్నారు. పంచెకట్టులో చేతులు పట్టుకొని నడుస్తున్న స్పెషల్ లుక్ ఆకట్టుకుంటుంది. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి మిక్కీ జే మేయర్ సంగీతం అందిస్తున్నారు. గోపీచంద్ సరసన డింపుల్ హయతి హీరోయిన్‌గా నటిస్తోంది.

# సందడి చేస్తోన్న కొత్త పోస్టర్లు




పండగ వచ్చిందంటే సినీ ప్రియులు కొత్త సినిమాల లేటెస్ట్ అప్డేట్ల కోసం ఎదురుచూస్తుంటారు. ఇక ఈరోజు శ్రీరామ నవమి సందర్భంగా ఓ వైపు సంబరాలు అంబరాన్ని అంటుతుండగా మరో వైపు సోషల్ మీడియాలో కొత్త పోస్టర్ల సందడి నెలకొంది. ఇప్పటికే నాని 'దసరా'తో ప్రేక్షకులకు పండగ తీసుకొస్తే.. ప్రభాస్ రాముడిగా కనిపిస్తూ కొత్త పోస్టర్తో ఉత్సాహం నింపాడు. అలాగే 'పొన్నియిన్ సెల్వన్2' ట్రైలర్ యూట్యూబ్లో ట్రెండింగ్లో నిలిచింది. పండగని పురస్కరించుకొని చాలా మంది దర్శక నిర్మాతలు వారి సినిమాలకు సంబంధించిన అప్డేట్లను నెటిజన్లతో పంచుకుంటున్నారు. అవేంటో చూసేద్దాం. ప్రభాస్ అభిమానులకు సర్‌ప్రైజ్ ఇస్తూ చిత్రబృందం 'ఆదిపురుష్' కొత్త పోస్టర్‌ను విడుదల చేసింది. దీంతో ప్రభాస్ ఫ్యాన్స్ ఫుల్ ఖుష్ అవుతున్నారు. 'మంత్రం కంటే గొప్పది నీ నామం' అనే క్యాప్షన్తో రిలీజ్ అయిన ఈ పోస్టర్ ప్రస్తుతం వైరలవుతోంది. రామాయణం ఆధారంగా రూపొందుతోన్న ఈ చిత్రంలో రాముడిగా ప్రభాస్ నటిస్తుండగా.. సీతగా బాలీవుడ్ హీరోయిన్ కృతిసనన్ అలరించనుంది. రావణుడిగా సైఫ్ అలీ ఖాన్ కనిపించనున్నారు. ఈ చిత్రం జూన్ 16న ప్రేక్షకుల ముందుకు రానుంది.

# నాని కెరీర్‌లోనే బిగ్గెస్ట్ మూవీగా...

## కళ్లు బైర్లు కమ్మేలా దసరా థియేట్రికల్ బిజినెస్..



నేచురల్ స్టార్ హీరోగా తెరకెక్కిన చిత్రం దసరా. అంటే సుందరానికి చిత్రం డివైడ్ టాక్ తర్వాత వచ్చిన ఈ పై నాని భారీగానే అంచనాలు పెట్టుకున్నారు. ఇక సుకుమార్ శిష్యుడు శ్రీకాంత్ ఓదెల తొలిసారి దర్శకుడిగా మారిన ఈ పై ఇండస్ట్రీలోనూ భారీ అంచనాలు ఏర్పడ్డాయి. నాని తన కెరీర్లోనే పూర్తి స్థాయిలో మాస్ లుక్లో కనిపించి ఒక్కసారిగా అందరి దృష్టిని ఆకర్షించారు. ఈ కు సంబంధించి విడుదలైన టీజర్, ట్రైలర్ చిత్రంపై ఒక్కసారిగా అంచనాలు పెంచేశాయి. ఇక ఈరోజు థియేటర్లలోకి వచ్చిన ఈ తొలి ఆట నుంచే పాజిటివ్ టాక్తో దూసుకుపోతోంది.నాని, కీర్తి సురేష్ల అద్భుత నటన, శ్రీకాంత్ దర్శకత్వ ప్రతిభకు ప్రేక్షకులు ఫిదా అవుతున్నారు. లో మాస్ ఎలిమెంట్స్, టేకింగ్ అద్భుతంగా ఉందంటూ చూసినవాళ్లు చెబుతున్నారు. ఇదిలా ఉంటే తెలుగుతోపాటు, మిందీ, మలయాళ, కన్నడ భాషల్లో గ్రాండ్గా రిలీజైన ఈ థియేట్రికల్ బిజినెస్ ఓ రేంజ్లో జరిగినట్లు తెలుస్తోంది. దసరా మూవీకి ప్రపంచవ్యాప్తంగా ఏకంగా రూ. 47.05 కోట్ల థియేట్రికల్ బిజినెస్ జరగడం విశేషం.నాని కెరీర్లో ఈ స్థాయిలో థియేట్రికల్ బిజినెస్ జరగడం ఇదే తొలిసారి కావడం విశేషం. ఇక ఈ బ్రేక్ ఈవెన్ కావాలంటే రూ.47.5 కోట్ల షేర్ ను రాబట్టాల్సి ఉంది. మొదటి రోజు నుంచే పాజిటివ్ టాక్ రావడం ఇప్పట్లో మరే పెద్ద విడుదలకు లేకపోవడంతో కలెక్షన్లు రావడం పక్కా అని ఇండస్ట్రీ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఇదిలా ఉంటే నాని కెరీర్లో ఇప్పటి వరకు అత్యధిక కలెక్షన్లు రాబట్టిన చిత్రంగా ఎంసీఏ ఉంది. ఈ రూ. 40 కోట్లు రాబట్టింది. దీంతో దసరా ఈ రికార్డు బ్రేక్ చేసి మరో కొత్త రికార్డ్ నెలకొల్పడం ఖాయమని అభిమానులు ఫిక్స్ అవుతున్నారు. మరి దసరా ఎలాంటి వండర్స్ క్రియేట్ చేస్తుందో చూడాలి.

# బలగానికి పెరుగుతోన్న ఆదరణ..

## అంతర్జాతీయ స్థాయిలో అవార్డు దక్కించుకున్న ఫీల్ గుడ్ మూవీ




ఏ ఇద్దరు కలిసి ఓ ఐదు నిమిషాలు మాట్లాడుకున్నా బలగం ప్రస్తావన తప్పకుండా రావాల్సిందే. ప్రస్తుతం తెలుగు రాష్ట్రాల్లో పరిస్థితి ఇదే. పల్లెటూరు పచ్చదాన్ని, మనుషుల మధ్య ఉండే సంబంధబాంధవ్యాలను తెరపై అద్భుతంగా ఆవిష్కృతమైన బలగం. దర్శకుడు వేణు తన అద్భుత పనితీరుతో ప్రేక్షకులను కంటతడి పెట్టించాడు. బంధాల కంటే డబ్బుకే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్న నేటి సమాజంలో మరోసారి మన మూలాలను పరిచయం చేసిన బలగానికి ప్రేక్షకులు బ్రహ్మరథం పడుతున్నారు. మరీ ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ఈ కు విశేష ఆదరణ లభిస్తోంది.చిన్నగా విడుదలై థియేటర్లలో భారీ కలెక్షన్లు రాబట్టిన ఈ చిత్రం ఇప్పుడు ఓటీటీలోనూ సత్తా చాటుతోంది. రికార్డు వ్యూస్తో దూసుకుపోతోంది. ఇక ప్రేక్షకుల మనసును దోచుకున్న ఈ విమర్శకుల ప్రశంసలు సైతం దక్కించుకుంటోంది. తాజాగా బలగానికి లాస్ ఏంజిల్స్ టోగ్రఫీ అవార్డు వరించింది. బెస్ట్ ఫీచర్ ఫిలిం, బెస్ట్ ఫీచర్ ఫిలిం టోగ్రఫీ కేటగిరీల్లో రెండు అవార్డులు సొంతం చేసుకుంది. ఈమేరకు లాస్ ఏంజిల్స్ టోగ్రఫీ విభాగం సర్టిఫికెట్స్ కూడా జారీ చేసింది. ఈ విషయాన్ని చిత్ర దర్శకుడు వేణు సోషల్ మీడియా వేదికగా పంచుకున్నారు. ఫోటోలను షేర్ చేస్తూ.. 'నా బలగం చిత్రానికి మూడో అవార్డు.. బలగం గ్లోబల్ లెవల్లో కూడా మెరుస్తోంది' అని ట్వీట్ చేశాడు. ప్రస్తుతం ఈ ట్వీట్ నెట్టింట వైరల్గా మారింది. ఇదిలా ఉంటే ఈ ను ప్రముఖ నిర్మాత దిల్‌రాజు నిర్మించిన విషయం తెలిసిందే.

Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Sree Seshasai Enterprises Plot No: 98/1, CIE Phase II, Gandhinagar, Quthabullapur Mandal, Medchal-Malkajgiri, Hyderabad-500 037.Telangana state and Published From H.No:6-3-864/4/B, SBN Arcade, 2nd Floor, Green lands, Opp: Green Park Hotel, Hyderabad - 500016 Telangana State, CHIEF EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.TELTEL/2016/72952. Phone No.040-27819999. E-mail Id: editor@manamnews.com.